



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 132 | ది. 24-7-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 132 | Date : 24-7-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


## కొత్త ఉపరాష్ట్రపతి ఎంపిక వేళ టీడీపీకి బిగ్ ఆఫర్

### చంద్రబాబు కే ఛాయిస్..!!



**న్యూఢిల్లీ,జూలై 23 (వార్తాప్రభ) :** ఏపీ కేంద్రంగా జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఉప రాష్ట్రపతి గా కొత్త వ్యక్తి ఎంపిక పైన కేంద్రంలోని ముఖ్య నేతలు కసరత్తు చేస్తున్నారు. జగదీప్ ధన్ఖడ్ తన పదవికి రాజీనామా చేయటంతో కొత్త చర్చ మొదలైంది. కాగా, నూతన ఉపరాష్ట్రపతి ఎంపికలో ప్రధాని మోదీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే ఈ పదవి భర్తీ చేయాలనే నిర్ణయంలో భాగంగా మిత్రపక్షాల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఈ కసరత్తులో భాగంగా టీడీపీకి ఢిల్లీ నుంచి బిగ్ ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఇప్పుడు చంద్రబాబు నిర్ణయం కీలకంగా మారనుంది. కొత్త ఉపరాష్ట్రపతి ఎంపిక పైన కేంద్ర నాయకత్వం కసరత్తు ఊపందుకుంది. గతంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎంపిక వేళ మోదీ- షా ద్వయం వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుత రాష్ట్రపతిగా మహిళ ఉండటంతో.. ఏ ప్రాంతానికి ఉప రాష్ట్రపతి పదవి ఇస్తారనే చర్చ మొదలైంది. అయితే త్వరలో బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు లో వచ్చే ఏడాది జరిగే ఎన్నికలు బీజేపీకి కీలకంగా మారుతున్నాయి. దీంతో.. బీహార్ నుంచి ఉప రాష్ట్రపతిని ఎంపిక చేస్తారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ గా ఉన్న జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ హరివంశ్ నారాయణ్ సింగ్ రాష్ట్రపతిని కలిశారు.

**ఛాన్స్ దక్కేదెవరికి..** బీహార్ సీఎం నితీశ్ కుమార్ కాబోయే ఉప రాష్ట్రపతి అంటూ ప్రచారం సాగుతున్న అందుకు ఆయన సుముఖంగా లేరని తెలుస్తోంది. దీంతో ప్రస్తుతం బీహార్ కు అవకాశం ఇవ్వాలని డిసైడ్ అయితే హరివంశ్ నారాయణ సింగ్ కు పరోక్షంగా కల్పించి ఉప రాష్ట్రపతిగా అవకాశం ఇవ్వటం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో దక్షిణాదికి ఇవ్వాలని భావిస్తే బీజేపీకి అనుకూలంగా మారిన కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ పేరు పైన చర్చ జరుగుతోంది. అదే విధంగా జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా లేదంటే ఢిల్లీ ఎల్జీ సక్సేనాలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. కాగా, మూడు రోజుల్లోనే ఈ ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ కానుంది.

**నితీశ్ - చంద్రబాబు ఛాయిస్..** దీంతో దాదాపుగా నితీశ్ ఛాయిస్ మేరకు ఉప రాష్ట్రపతి ఖరారు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక నితీశ్ పార్టీకి ఉప రాష్ట్రపతి హోదా దక్కితే.. ఎన్డీఏలో మరో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీకి మరో ప్రధాన పదవి ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ పదవి టీడీపీకి ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాదికి డిప్యూటీ స్పీకర్ ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. అయితే, టీడీపీ నుంచి గెలిచిన 16 మంది ఎంపీల్లో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. మిగిలిన వారిలో డిప్యూటీ స్పీకర్ పదవి స్వీకరించేందుకు సీఎం చంద్రబాబు ఎవరికి అవకాశం ఇస్తారనేది కీలకంగా మారుతోంది. గతంలో టీడీపీ నుంచి బాలయోగి స్పీకర్ గా పని చేశారు. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవి తిరిగి టీడీపీ నుంచి నిర్వహించే సమర్థత ఎవరికి ఉంది.. సామాజిక - ప్రాంతీయ లెక్కల్లో ఎవరిని వరిస్తుందనేది పార్టీలో చర్చగా మారింది. దీంతో, చంద్రబాబు ఆలోచన ఏంటి.. ఏం జరగను ఉందనేది మరో రెండు రోజుల్లో పై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# 50 వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

- విశాఖకు మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు
- రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు 9వ ఎస్ ఐ పి బి లో ఆమోదం
- నాలుగు ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఇమేజ్ పెరుగుతుందన్న నారా లోకేష్
- భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలన్న సిఎం
- మౌలిక వసతులకు లోటు లేకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశం
- రూ.16,466 కోట్లతో సిఫి డేటా సెంటర్ ఏర్పాటు



**అమరావతి,జూలై 23 (వార్తాప్రభ) :** ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. రాష్ట్రానికి కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు చేయడంతో పాటు సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు.

**వివిధ కంపెనీల పెట్టుబడుల వివరాలు :** 1. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. 2. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. 3. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. 4. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి.

**సిఫీ :** సిఫీ టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.

**సత్వా :** సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ, ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది.

**బీవీఎం :** కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హొటల్స్, ఐటీ పార్కు నిర్మాణంలో అనుభవం ఉంది.

**ఏఎన్ఎస్ఆర్ :** ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది.

**113 ప్రాజెక్టులు, రూ.5,94,454 కోట్ల పెట్టుబడులు :** కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీలో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

## కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం: రేవంత్ రెడ్డి

- అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు వెల్లడి
- సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్న సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**న్యూఢిల్లీ,జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరగా ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించామని తెలిపారు. ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే కేంద్రం త్వరగా బిల్లును ఆమోదించాలని కోరారు. రిజర్వేషన్ల అంశంపై బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి, ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగించాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అంటున్నారని, కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం ఉంటుందా..? అని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాలను పేర్కొనలేదని అన్నారు. తమకు ఏ కులం లేదని 3.99 శాతం మంది చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు. కులగణన సర్వే డేటాను ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో పెడతామని అన్నారు. తాము కల్పించే రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదని స్పష్టం చేశారు.పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం నిబంధన దాటిపోయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని నిబంధనలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తున్నాయా..? అని ధ్వజమెత్తారు. కేంద్ర పదవుల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ,జూలై 23 (వార్తాప్రభ) :** జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది. అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి నిన్న ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హెూంశాఖకు పంపారు. కేంద్ర హెూంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

## అప్రమత్తతోనే అందరికీ ఆరోగ్యం

- ఐపీఎంలో 150 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, జూలై 23 (వార్తాప్రభ) :** మెరుగైన వైద్య సేవలందించడమే కాదు... ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ప్రజల ఆహారపు అలవాట్లు మొదలుకుని... ఆర్గానిక్ ఉత్పత్తులు వినియోగించడం వరకు కార్యాచరణ అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ పనితీరు.. టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు, మెడికల్ కాలేజీల నిర్మాణం వంటి అంశాలపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'భవిష్యత్తులో వైద్య ఖర్చులనేవి ప్రజలకు భరించలేని ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉందని... ఈ భారం తగ్గేలా చేయాలంటే ఆరోగ్యం మీద ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు.. ఆహారపు అలవాట్లల్లో తీసుకురావాల్సిన మార్పుల పైనా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లను కొనసాగిస్తే.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. పురుగు మందులు వినియోగించని ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలి. ఈ దిశగా రైతులు, ప్రజలను చైతన్యం చేయాలి. ఈ మేరకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయాలి.' అని అన్నారు. అప్రమత్తత, ముందు జాగ్రత్త చర్యలతో అందరికీ ఆరోగ్యం అని సిఎం చంద్రబాబు అన్నారు. తగు జాగ్రత్తలతో వ్యాధుల నియంత్రణ చేపట్టాలని అన్నారు. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలంటే ఆరోగ్య పరిరక్షణ అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు.

# టీడీపీకి కొలికపూడి బిగ్ షాక్..!

### వైసీపీ నేత పెద్దిరెడ్డితో భేటీ వీడియో వైరల్



**రాజమహేంద్రవరం,జూలై 23 (వార్తాప్రభ) :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తలనొప్పులు తెచ్చి పెడుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఇప్పుడు మరో సంచలనం రేపారు.పార్టీలో కొంతకాలంగా అసంతృప్త ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ఇవాళ ఉన్నట్లుండి ఓ ఎయిర్ పోర్టులో వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలుసుకున్నట్లుగా ఉన్న ఓ వీడియో వైరల్ అవుతోంది. ఇది బహిరంగంగానే కావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో కొలికపూడి చూపు వైసీపీ వైపు మళ్లుతోందా అన్న చర్చ మొదలైంది.ఇప్పటికే తిరువూరులో నిత్యం వివాదాలతో వార్తల్లో నిలుస్తున్న కొలికపూడి శ్రీనివాసరావుపై టీడీపీ అధిష్టాన కూడా గుర్రుగా ఉంది. తాజాగా తిరువూరులో పోలీసు స్టేషన్ కు వెళ్లి అక్కడ ఎస్సైపై చిరుబుర్రులాడిన కొలికపూడి గంజాయి బ్యాచ్ కు సహకరిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. నిన్న రాత్రి వరకూ స్టేషన్ లోనే ఉండి పోలీసులకు చుక్కలు చూపించారు. దీనిపై టీడీపీ స్పందించేలోపే ఆయన ఎయిర్ పోర్టులో వైసీపీ నేత పెద్దిరెడ్డిని కలుసుకున్న వీడియో వైరల్ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.టీడీపీ ఎమ్మెల్యేగా తొలిసారి పోటీ చేసి తిరువూరులో గెలిచిన కొలికపూడి శ్రీనివాసరావు వరుసగా వివాదాల్లో చిక్కుకోవడం, పార్టీ అధిష్టానం మందలించి వదిలేయడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో అసలు వివాదాలకు కారణం విజయవాడ ఎంపీ కేశినేని చిన్నియే అంటూ పలుమార్లు కొలికపూడి ఆరోపణకు కూడా చేశారు. పార్టీలో చిన్ని అధిపత్యాన్ని ఎదుర్కొని కొనసాగడం కూడా కొలికపూడికి కష్టంగా మారింది. అసలే అధిష్టానం వద్ద పలుకుబడి ఉన్న చిన్ని తనను అడుగడుగునా అడ్డుకుంటున్నారన్న అసంతృప్తి ఆయనలో ఉంది. అదే సమయంలో టీడీపీ అధిష్టానం కూడా వరుస వివాదాలతో కొలికపూడికి నియోజకవర్గంలో సహకారం లేకుండా చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆయన అధికారులు, పోలీసులపై బహిరంగంగానే విమర్శలకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీలోకి వెళ్లేందుకు కొలికపూడి రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. అదే సమయంలో వైసీపీ జగన్ కు సన్నిహితుడైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వీడియో వైరల్ కావడంతో ఈ ప్రచారం మరింత ముదిరింది. దీనిపై ఇరు వర్గాలు నోరు విప్పడం లేదు. అయితే ఒక వేళ కొలికపూడి పార్టీని వీడాలని భావించినా పార్టీ ఆయన్ను బుజ్జగించే అవకాశాలు కూడా లేనట్లు తెలుస్తోంది. అదే సమయంలో వైసీపీ ఆహ్వానించేందుకు సిద్ధంగానే ఉంటుంది.

# ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై వేటు

- ఓ ఎర్రచందనం స్మగ్లర్ కు ఫోన్లు ఇచ్చినట్టు ఆరోపణలు
- ఇవే ఆరోపణలతో నిన్న ఐదుగురి సస్పెన్షన్
- విచారణ జరుపుతున్న డీఐజీ రవికిరణ్




**అమరావతి,జూలై 23 (వార్తాప్రభ) :** ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. డిప్యూటీ సూపరింటిండెంట్ రమేశ్, జైలర్ రఫీ అనే ఇద్దరు జైలు అధికారులను సస్పెండ్ చేస్తూ జైళ్ల శాఖ డీజీ ఉత్తర్వులు జారీ చేశారు. జైలర్ రఫీ ఇటీవలే కడప నుంచి అనంతపురం జైలుకు బదిలీ అయ్యారు. అయితే, ఓ ఎర్రచందనం స్మగ్లర్ కు సెల్ ఫోన్లు ఇచ్చారని ఈ ఇద్దరు అధికారులపై ఆరోపణలు వచ్చాయి. ఇవే ఆరోపణలతో నిన్న ఐదుగురిని సస్పెండ్ చేశారు. కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ నివేదిక ఆధారంగా జైళ్ల శాఖ డీజీ ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో స్మగ్లర్ జాకీర్ నుంచి జైలు అధికారులు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కడప రిమ్స్ పోలీసులకు ఫిర్యాదు చేసి 3 ఫోన్లు అప్పగించారు. కాగా, ఈ వ్యవహారంలో కడప జైలులో డీఐజీ రవికిరణ్ విచారణ కొనసాగుతోంది.

# ఎస్ సి సామాజిక భవనానికి రూ.20 లక్షలు నిధులు మంజూరు

- మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణ
- హర్షం ప్రకటించిన బొడ్డు వేణుగోపాలరావు



**పెడన,జూలై 23 (వార్తాప్రభ) :** పట్టణంలోని ఎస్సీ ప్రాంతానికి కమ్యూనిటీ హాలు నిర్మాణం నిమిత్తం రూ.20.00 లక్షల కేటాయించి తక్షణమే నిధులను విడుదల చేసిన మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేసున్నామని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. మంత్రివర్యులు శాసనసభ్యులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెడన పట్టణంలోని గుణ్ణాలపల్లి పర్యటించిన సందర్భంగా ఆ ప్రాంత వాసులు చేసిన విన్నపం మేరకు మంత్రి నారాయణ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ స్పందించి 24 గంటల గడవకముందే నిధులు మంజూరు చేసి తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వంగా రుజువు అయ్యిందని అన్నారు. అలాగే పెడన పట్టణంలో డ్రెయిన్ల నిర్మాణానికి ప్రకటించిన రూ.2.0 కోట్లు కూడా త్వరలోనే మంజూరు నేపథ్యంలో పురపాలక సంఘాల్లో అభివృద్ధి వేగవంతం కానుందని వేణు తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు నీటి సంఘం అధ్యక్షుడు కమ్మగంటి వెంకటేశ్వరరావు కూడా హర్షం ప్రకటించారు.

# కూడూరు లో పొలం పిలుస్తుంది



**పెడన,జూలై 23 (వార్తాప్రభ) :** పొలం పిలుస్తోంది కార్యక్రమం కుదురూ గ్రామంలో బుధవారం నిర్వహించడమైంది. ఈ కార్యక్రమం కృష్ణా జిల్లా వనరుల కేంద్రం నుంచి డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జ్యోతి రమణి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి పద్మజ పెడన మండల వ్యవసాయ అధికారి ఎస్. జెన్నీ ఆధ్వర్యం లో నిర్వహించడమైంది. జ్యోతి రమణి రైతులకు వరి లో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి ఎలుకల నివారణ వరి లో చీడ పీడల నివారణ గురించి వివరించారు. పద్మజ వరి లో కలుపు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. వరి లో పంటల బీమా ప్రాముఖ్యత, ఈ పంట నమోదు ప్రాముఖ్యత వ్యవసాయ అధికారి ఎస్ జెన్నీ వివరించారు. గట్ల మీద కంది విత్తనాలు నూరు శాతం రాయితీ తో రైతులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాస్ రావు నాగేశ్వరరావు, ఫణీంద్ర వెంకన్న బాబు కీర్తి మరియు కుదురు నడుపురు నేలకొండపల్లి రైతులు పాల్గొన్నారు

# నిడమర్రు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం...




**కృత్తివెన్ను,జూలై 23 (వార్తాప్రభ) :** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బంటుమిల్లి సబ్ డివిజన్ రమాదేవి మాట్లాడుతూ కలుపు యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు 1.నామిని గోల్డ్ 100 నుంచి 120 ఎం ల్ ఎకరానికి 2.కౌన్సిల్ ఆక్టివ్ 90 గ్రాములు ఎకరానికి 3.ఆఫీసర్ బిస్పైరిబాక్ సోడియం ంపైరాఆక్సీసులఫురోన్ ఏతేల్ 60 గ్రాములు ఎకరానికి వాడడం ద్వారా కలుపును సమగ్రవంతంగా నిర్మూలించవచ్చని తెలియజేశారు మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ ఆగస్టు 15 తారీకు లోపు పంటల బీమా ఖరీఫ్ 2025 కు ఎకరానికి రు 830/ చెల్లించి మీసేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు, రైతులందరికి యూరియా అందుబాటులో ఉంచుతామని ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ రమాదేవి , కృత్తివెన్ను మండల వ్యవసాయ అధికారి పి మాధురి కిరణ్ , వ్యవసాయ విస్తరణ అధికారి టి అజయ్, గ్రామ వ్యవసాయ సహాయకులు జి సాయికుమార్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు...

# రహదారి అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

-మొరుసుమిల్లి లో రూ. 1.68 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులు





**మైలవరం,జూలై 23 (వార్తాప్రభ) :** మండలంలోని మొరుసుమిల్లి గ్రామ పరిధిలో నాబార్డు నిధులు రూ. 1.68 కోట్ల అంచనా వ్యయంతో 3.2 కిలోమీటర్ల పొడవునా మొరుసుమిల్లి నుంచి తండాకు వెళ్లే రహదారి అభివృద్ధి పనులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ చాలా కాలంగా రోడ్డు గుంతలు మయంగా మారడంతో ప్రజలు, వాహన చోదకులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. అయితే గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి చర్యలు చేప్పట్టినట్లు పేర్కొన్నారు.

**మొరుసుమిల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు:** గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించే కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ప్రజలకు సంక్షేమ పథకాల వల్ల లబ్ది కలుగుతుందా? లేదా? అంటూ నేరుగా ప్రశ్నించారు. తల్లికి వందనం, దీపం కింద గ్యాస్ సిలిండర్ల రియంబర్స్మెంట్ సొమ్ము జమ అయిందా? లేదా? అని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింతగా ప్రజలకు మంచి పాలన అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం మంజూరు

- చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు





**మైలవరం,జూలై 23 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు. మైలవరం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.5,62,577లు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన చెక్కులను శాసనసభ్యులు కృష్ణప్రసాదు మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బుధవారం అందజేశారు. లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భం గా లబ్ధిదారులు సీఎం కి, శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మండలి కృషితో గోపన్న డ్రైనేజీ పూడికతీత పనుల ప్రారంభం

- పనులు ప్రారంభించిన ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దీవనబోయిన, నీటి సంఘాల అధ్యక్షులు జనసేన నేతలు




**కోడూరు,జూలై 23 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని ద్వారకా దగ్గర నుండి వేటపాలెం వరకు వెళ్లే గోపన్న డ్రైనేజీ పూడికతీత పనులను అవనిగడ్డ శాసనసభ్యులు, శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ కృషితో పనులను చేపట్టారు. బుధవారం నాడు ద్వారక వద్ద గల గోపన్న డ్రైనేజీ పూడికతీత పనులను తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు పూజలు నిర్వహించి, కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సహకారంతో నియోజకవర్గంలో అన్ని ప్రధాన డ్రైనేజీల పూడికతీత పనులు నిర్వహించినట్లు ఆయన అన్నారు. పనులు జరిగేటప్పుడు రైతులు కూడా దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పనులు పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, ఉల్లిపాలెం, ఇరాలి నీటి సంఘాల అధ్యక్షులు, ఇజ్జినేని శివాజీ, గంజాల సుందర్రావు, జనసేన పార్టీ నేతలు సిద్దినేని అశోక్ నాయుడు, పూత బోయన సీతారత్న సాయిబాబు,కాగిత రామారావు, ముద్దినేని చంద్రరావు,అప్పికట్ల వినోద్, బచ్చు పూర్ణచంద్రరావు, చందు రామాంజనేయులు, బచ్చు నాగమల్లేశ్వరరావు, జూపూడి వాసు, వడ్డీరామరావు, అమ్మిశెట్టి వీరభద్రరావు, కటారి వెంకన్న దేవన బోయిన బసవయ్య, దేవనబోయిన వెంకటేశ్వరరావు తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిరోధానికి కీలక ముందడుగు

- కాకినాడ,గుంటూరు, కడపలో ఆధునిక రేడియేషన్ పరికరాలు



**కాకినాడ,జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు న్యూఢిల్లీలో కేంద్ర చమురు, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలో సహకారంగా ఓఎన్జీసీ ఇండియా నుండి సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్సార్ నిధుల ద్వారా మూడు రేడియేషన్ మిషన్లను సమకూర్చే అంశంపై చర్చ జరగగా, ఒక్కొక్కటి సుమారు రూ.16 కోట్లు విలువగల పరికరాలు అందించేందుకు ఓఎన్జీసీ అంగీకరించింది. మొత్తం విలువ సుమారు రూ.48 కోట్లు. ఈ అత్యాధునిక యంత్రాలను త్వరలో కాకినాడ,గుంటూరు, కడప జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ పరికరాలు క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడంలో అలాగే రేడియేషన్ చికిత్సలో కీలకంగా పనిచేస్తాయి. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఇది కేవలం సాంకేతిక సహాయం కాదు ప్రజల ప్రాణాల కోసం నిలిచే ఆశ. క్యాన్సర్‌పై పోరాటానికి కేంద్ర మంత్రుల సహకారం తమకు బలాన్ని ఇస్తోందన్నారు. ఓఎన్జీసీ యాజమాన్యానికి,కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరి,డా. పెమ్మసాని చంద్రశేఖర్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

-వరద నీటికి నీట మునిగిన పంట పొలాలు..



**పెనుగంచిప్రోలు,జూలై 23 (వార్తాప్రభ) :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామంలో నీట మునిగిన పంటపొలాలు చూసి లబోదిబోమంటున్నారు.

# విద్యార్థులతో కలిసి నాట్లు వేసిన ఆర్డీవో కె.మాధురి



**తిరువూరు,జూలై 23 (వార్తాప్రభ) :** మండలంలోని రోలుపడి గ్రామములో ఈరోజు "పొలం పిలుస్తోంది" కార్యక్రం లో రైతులు మరియు విద్యార్థులు తో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారి కుమారి కె. మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మొదటగా గ్రామ పంచాయితీ కార్యలయము లో రైతులతో ఉద్యానవన పంటలు, సేంద్రియ ఎరువులు వాడకం వాటి ఆవశ్యకత మరియు ప్రభుత్వం నుండి రైతులకు రాయితీ ద్వారా అందించే వ్యవసాయ పరికరాలు, పలు యంత్రాలను మరియు డ్రోన్ లను రైతులు ఉపయోగించుట విషయమై రైతులకు అవగాహన కల్పించారు. తదుపరి మండల పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి రోలుపడి గ్రామములో వ్యవసాయ క్షేత్రం లో వరి నాట్లు వేయుచున్న పొలాలను సందర్శించి విద్యార్థులతో వ్యవసాయం యొక్క ఆవశ్యకత మరియు రైతులతో వారి కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు తహసిల్దార్ ఉదయ భాస్కర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి హెచ్. రవి బాబు, మండల వ్యవసాయ అధికారి పి. పద్మ మరియు ఇతర రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడు మాటలు సిగ్గుచేటు : జమ్మలమడక నాగమణి



**కాకినాడ,జూలై 23 (వార్తాప్రభ) :** ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలంటే ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మేయాలని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించడం సిగ్గుచేటని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. ఎన్నికల ముందు అమలు చేయడానికి సాధ్యం కానీ పథకాలను కూటమి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఉంచి తీరా అధికారం వచ్చిన తర్వాత చేతులెత్తేయడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఇది కూటమి ప్రభుత్వం అసమర్ధతను సూచిస్తుందని అన్నారు. ఇప్పటికే మహిళలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక అరకొరగా అమలు చేసినా అందరికి అందకుండా కోత విధించి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు. సూపర్ సిక్స్ అంటూ అమలుకు సాధ్యం కానీ పథకాలతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం అసాధ్యమైన వాటిని సుసాధ్యం చేస్తామంటూ ప్రగల్భాలు పలికి ప్రజలను నమ్మబలికి నేడు చేతులెత్తేయడం చంద్రబాబు మోసపూరిత రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడం ఆశ చూపించడం మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరం కాలంలోనే లక్షా అరవై కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి ఎవరి జేబులు నింపారో ప్రజలకు తెలపాలని ఆమె డిమాండు చేశారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని ప్రభుత్వం పాలన చేతకాక రాష్ట్రాన్ని అమ్మేయాలంటూ తన అసమర్ధతను వ్యక్తం చేస్తుందని ఆమె అన్నారు. జగన్ పాలనా కాలంలో ప్రతినెల డి బి టి ల ద్వారా చేయూత, ఆసరా, అమ్మ ఒడి, కాపు నేస్తం పథకాల ద్వారా క్రమం తప్పకుండా మహిళలకు సహాయం అందేదని, అనేక అధ్యయనాలు చేసిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను రూపొందించామని గొప్పలు చెప్పిన లోకేష్ సంక్షేమ పథకాలను సక్రమంగా అందించడంలో తన అసమర్ధతను చేతకానితనాన్ని చూపిస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. మహిళల పట్ల వారి సంక్షేమం పట్ల ఈ కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారికి రక్షణ కల్పించడంలో సంక్షేమ పథకాలను అందించడంలో అన్ని విషయాల్లోనూ చిన్నచూపు చూస్తుందని ఆమె ఆరోపించారు. ఇటీవల పల్నాడులో వీఆర్వో పిల్లల పేర్లు రేషన్ కార్డులో నమోదు చేయాలంటే పక్కనెక్కాలంటూ మహిళ పట్ల ప్రవర్తించిన తీరు బాలకృష్ణ నియోజకవర్గమైన హిందూపురంలో అతని అనుచరుడు మహిళ పట్ల జుగుప్సాకరంగా చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు. ఈ ప్రభుత్వం మహిళల పట్ల తన వైఖరిని మార్చుకోకపోతే మహిళలు తగిన బుద్ధిచెబుతారని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను ప్రభుత్వ మోసాలను ఇప్పటికే మహిళలు గమనిస్తున్నారని ఆమె హెచ్చరించారు.

# ముక్కొళ్ళుపాడు గ్రామంలో వైసీపీ గుండాలు చేస్తున్న దాడులు, అరాచకాలు అరికట్టాలి

- మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ ఏబి వెంకటేశ్వరరావు....
- పార్టీ మారినా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో వారిదే పెత్తనం అంటూ ఆరోపించిన ఏబీ వెంకటేశ్వరరావు...



**నూజివీడు,జూలై 23 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం ముక్కొళ్ళుపాడు గ్రామంలో వైసీపీ గుండాలు చేస్తున్న అరాచకాలపై మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ ఏబి వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. ఆంబోతులేవి ఆవులు కావని, వైసీపీ నుండి టిడిపిలోకి వచ్చినవారు.. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో మదమెక్కి గ్రామంలో రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన విరుచుకుపడ్డారు. ముక్కొళ్ళుపాడు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా డ్వాక్రా మహిళా సంఘాల బుక్ కీపర్ ను తొలగించేందుకు గ్రామ ఉపసర్పంచ్ కలగర శివసాయి, అతని అనుచరులు ప్రయత్నాలు చేయడంతో పాటు గత వైసిపి ప్రభుత్వంలో దాడులు చేసి అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ వైసిపి గుండాలే ఇప్పుడు కూడా పెత్తనం చెలాస్తున్నారంటే మండిపడ్డారు. వారు చేస్తున్న అరాచకాలను అరికట్టలేరా? అంటూ పోలీసులను ప్రశ్నించారు. గ్రామంలో వైసీపీ నాయకుడిగా చలామణి అవుతూ, నూజివీడు పట్టణంలో టిడిపి నాయకుడిగా వ్యవహరిస్తూ, ముక్కొల్లుపాడు గ్రామంలో మాత్రం టిడిపి కార్యకర్తలు, నాయకులు, మహిళలపై దాడులకు తెగపడుతున్న శివ సాయి, అతని అనుచరులపై పార్టీ అధిష్టానం దృష్టి సారించాలన్నారు. నూజివీడు రూరల్, పట్టణ పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదని పోలీసులను ప్రశ్నించారు. బుక్ కీపర్ పదవికి రాజీనామా చేయకపోతే పద్మ అనే మహిళను చంపేస్తామని బెదిరించడంతో పాటు దాడి చేసి చెయ్యి విరగొట్టారని, పోలీసులు తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఏబీ వెంకటేశ్వరరావు కోరారు. గ్రామంలో వైసీపీ గుండాల అరాచకాలు, దాడులు పెరిగిపోయాయని,డ్వాక్రా మహిళా సంఘాలను ఆటో ఎక్కించుకున్నాడన్న కారణంగా ఆటో డ్రైవర్ పై దాడి చేస్తే, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నుండి టిడిపిలోకి మారి, మళ్లీ వాళ్లే పెత్తనం చెలాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. టిడిపి కార్యాలయం చుట్టూ తిరుగుతూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వైసీపీ గుండాలు దందాలు చేస్తున్నారని విమర్శించారు. వైసిపి గుండాలు చేస్తున్న అరాచకాలు మంత్రి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి వెళుతుందని భావిస్తున్నానని, వారు చేస్తున్న అరాచకాలను పోలీసులు అరికట్టకపోతే, గ్రామస్తులే తగిన గుణపాఠం చెప్పవలసి వస్తుందని ఏబి వెంకటేశ్వరరావు హెచ్చరించారు.

# మినీ ఫిషింగ్ హార్బర్ కు కార్యాచరణ



**అమలాపురం,జూలై 23 (వార్తాప్రభ) :** అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ పూర్తిస్థాయిలో నిర్వహణ చేపట్టేలా కార్యాచరణ రూపొందించడం జరిగిందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ (విశ్రాంత ఐఏఎస్) మినీ ఫిషింగ్ హార్బర్ 14 మంది కమిటీ సభ్యులకు సూచించారు. కలెక్టరేట్ నందు కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి హార్బర్లో పూర్తిస్థాయి వసతుల కల్పనకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మినీ హార్బర్ కు నీటి వసతి కోసం రూ.30 లక్షల అంచనా వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి పల్లిపాలెం నుండి పైప్లైన్ ద్వారా సరఫరా చేయాల్సి ఉందన్నారు. మినీ హార్బర్ కు వెళ్లే అప్రోచ్ రోడ్డును నరేగా అనుసంధానంతో మెటీరియల్ కాంపోనెంట్ కింద సిసి రోడ్డు రూ.20 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించిన యెడల రోజువారి సుమారు 200 పైబడి పడవలు రాకపోక లు సాగించి చేపల ఉత్పత్తి ఎగుమతి, దిగుమతి లావాదేవీలు జరిగి మత్స్యకారుల జీవనోపాదులు మెరుగుపడతాయన్నారు. ప్రతిరోజు ఈ మినీ హార్బర్ నుండి సింగపూరు బెంగుళూరు గోవా హైదరాబాదు ముంబాయి,కేరళలకు చేపల ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయన్నారు. విద్యుత్ సరఫరాకై రూ. 19.5లక్షలు అంచనా వ్య యంతో రెండు కిలోమీటర్ల మేర ఎల్టి లైన్ నిర్మించడానికి ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. ఈ యొక్క బేసిక్ వసతులు కల్పించిన ఎడల రోజువారి 200 పైబడి మాస్ స్కేల్లో హార్బర్ కు చేరి మత్స్య సంపద లావాదేవీలను నిర్వహించేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. చేపల వేటకు సంబంధించి మత్స్యకార పడవలకు రాయితీతో కూడిన పెట్రోల్ బంకులు ఏర్పాటుకు ఏజెన్సీ ముందుకు వచ్చిం దన్నారు. ఈ మినీ హార్బర్ కు పూర్తిస్థాయి వసతులు కల్పనకు కృషి చేయడం జరుగుతుందని హార్బర్ కు రోజువారి పడవ ల రాకపోకల కు సంబంధించి బెర్తింగ్ చార్జీలు షాపుల అద్దెలు వసూలు చార్జీలు, వంటి అంచనాలను రూపొందించడం జరిగిందని నెలకు షాపులు నిర్వహణ అద్దెలు ,బోటింగ్ బెర్తింగ్ చార్జీలకు సంబంధించి యాక్టివిటీ అంతటికీ సుమారుగా రూ.10 లక్షలు రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని కమిటీ అభిప్రాయ పడిందన్నారు. జిల్లాలో 62 ట్రాన్స్ పాండర్స్ మేకనైజ్డ్ బోట్లకు కమ్యూనికేషన్ నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెక్యూరిటీ నిర్వహణ ఆపరేషన్ క్యాం టీన్ నిర్వహణ అంశాలకు సంబం ధించి ప్రభుత్వ పరంగా బేసిక్ పెట్టుబడి పెట్టాల్సిందని అదేవిధంగా ఏజెన్సీలు కూడా కొంతమేర బేసిక్ పెట్టుబడులు పెట్టాలని దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ అన్ని అంశాలను క్రోడీకరించి నిర్వహణకు సంబంధించి న విధివిధానాలను రూపొందించడం జరుగు తుందని కలెక్టరు స్పష్టం చేశారు. తదుపరి ఒక ఏజెన్సీకి నిర్వహణ సెక్యూరిటీ ఆపరేషన్ బాధ్యతలను అప్పగిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు. టి.నిశాంతి ఆర్డీవో కె.మాధవి మత్స్య శాఖ జెడ శ్రీనివాసరావు ఏడి వర్ధన్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పద్మనాభం ఎస్పై శాస్త్రి,అంతర్వేది పాలెం సర్పంచ్ ఓడుగు శ్రీనివాస్, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు కోలాటి నరసింహ స్వామి ఆచార్యులు కమిటీ సభ్యులు డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ జూలై 23 (వార్తాప్రభ)** : గాజుల రామారం డివిజన్ ఆక్సిజన్ పార్క్ వద్ద రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమానికి బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పచ్చదనం పెంపొందించినపుడే సమృద్ధిగా వర్షాలు, వాతావరణ సమతుల్యత ఉంటుందని, ప్రతీ ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షించినట్లయితే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బీట్ ఆఫీసర్ ఎండి. అర్షద్, దూలపల్లి రేంజ్ సిబ్బంది, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు విజయ్ రాంరెడ్డి, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రుద్ర అశోక్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, రాములు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సాజిద్, హమీద్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, సాధు యాదవ్, సంధ్యా రెడ్డి, మామీ తదితరులు పాల్గొన్నారు.

## ఓం ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యుల నేతృత్వంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**శేరిలింగంపల్లి,జూలై 23 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలో మియాపూర్ విలేజ్ లో రాచమళ్ళ ఓంప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది.ఈ ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా పోతురాజుల నృత్యాలు,శివసత్తుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్,కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,స్థానిక నాయకుడు,మహిళలు,భక్తులు,పరిసర ప్రాంతావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాల పనులు త్వరితగతిన పూర్తి చేయండి

***అధికారులతో కలిసి సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీకాంత్***





**శేరిలింగంపల్లి,జులై 23 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజాఫర్ హైహ్మద్ నగర్ కాలనీ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ వరకు తలెత్తినటువంటి యుజిడి డ్రైనేజ్ సమస్యను జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి,డిజిఎం నారాయణ తో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజాఫర్ హైహ్మద్ నగర్ కాలనీ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ వరకు తలెత్తినటువంటి డ్రైనేజ్ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి సమస్యను పరిష్కరించడం జరిగినదని,దీప్తి శ్రీ నగర్ కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హోల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీ వాసులకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ పనులు,మంచినీటి లీకేజీ పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడాలని, సమస్యలను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ!!

● మంత్రి వివేక్ చేతులు మీదుగా నియామక పత్రం స్వీకరణ ● కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తా ● ఐఎన్టీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ రాచకొండ కోటేశ్వర్లు





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ కోటేశ్వర్లు నియమించబడినారు. ఈ మేరకు బుధవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా నియామక పత్రాలను స్వీకరించారు రాచకొండ. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ..... గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన తనను గుర్తించి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీగా నియమించడం ఆనందాన్ని కలిగిస్తున్నదని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తా అని తెలిపారు. ఐఎన్టియుసి ఆల్ ఇండియా సీనియర్ సెక్రెటరీ బాబర్ సలీం పాషా, కేంద్ర కమిటీ కార్యదర్శి గుమ్మడి కుమారస్వామి, బి.చందర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మందు బాబులకు జరిమానా!!

● "డ్రంక్ అండ్ డ్రైవ్"లో పట్టిబడిన ఒకరికి జైలు శిక్ష ● ఒక్కొక్కరికి 2వేల రూపాయల ఫైన్ ● మద్యం సేవించి వాహనాలను నడపవద్దు ● ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి ● రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బి.రాజేశ్వరరావు

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 23 (వార్తాప్రభ ప్రతినిధి)** మందు బాబులకు జరిమానా విధించారు గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఆరుగురు నిందితులలో ఒకరికి జైలు శిక్ష విధించినట్లు, ఐదుగురికి ఒక్కొక్కరికి 2వేల రూపాయల చొప్పున మొత్తంగా పదివేల రూపాయల జరిమానా విధించినట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బి.రాజేశ్వరరావు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దు అని, ట్రాఫిక్ నియమ నిబంధనలను వాహనదారులు అందరూ కూడా తప్పనిసరిగా పాటించాలి అని ప్రకటనలో పేర్కొన్నారు.

# సి.ఎం. సహాయనిధి అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి - బిఆర్ఎస్ నాయకులు






**కుత్బుల్లాపూర్ జూలై 23 వార్తా ప్రభ** కుత్బుల్లాపూర్ 126 - జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ కి చెందిన పి.హనుమంత్ రావు తండ్రి పి.నారాయణ (63), 125 - గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ కి చెందిన మహమ్మద్ అజ్మాత్ అలీ తండ్రి మహమ్మద్ అహ్మద్ అలీ (72) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పి.హనుమంత్ రావు కు 2,00,000/- రూపాయలు, మహమ్మద్ అజ్మాత్ అలీకి 1,50,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా బుధవారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మల్లేష్ గౌడ్, పాపులు గౌడ్, విఠల్, మల్ల చారి, అయోధ్య, వెంకటేష్, రాజా భాయ్, షమీమ్ బేగం, దుర్గా, ఫర్జానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం కొనసాగుతున్న స్వచ్ఛత కార్యక్రమం!!

● రామగుండంలో చురుగ్గా 100 రోజుల కార్యచరణ ● శుభ్రత పరిశుభ్రతపై అవగాహన ● భారీ వర్షాల నేపథ్యంలో తస్మాత్ జాగ్రత్త ● రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ జే.అరుణశ్రీ






**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 23 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నవి. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలను అదనపు ఇన్చార్జి కమిషనర్ జే.అరుణశ్రీ స్వయంగా పరిశీలిస్తున్నారు. తాజాగా బుధవారం స్థానిక పర్యాటక కేంద్రమైన రాముని గుండాల ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు పారిశుద్ధ్య సిబ్బంది. పిచ్చి చెట్లు, పొదలను తొలగించారు. పర్యాటక కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటకులను కోరారు. జనగామలో ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, హోమ్ కంపోస్టింగ్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నగరపాలక సంస్థ కార్యాలయం ప్రత్యేక ప్రకటనలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కిరణ్, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్వేత, ఆర్పిలు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# 200 కోట్లకు ఉచిత బస్సు ప్రయాణాలు!!

● మహాలక్ష్మి పథకం దేశానికి ఆదర్శం ● ఆర్టీసీ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం కర్తవ్యం ● ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. మహిళలకు అసలైన గౌరవం ● రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 23 (వార్తాప్రభ ప్రతినిధి)** మహాలక్ష్మి పథకం దేశానికి ఆదర్శం అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. తెలంగాణ ఆర్టీసీ కల్పిస్తున్న మహాలక్ష్మి ఉచిత ప్రయాణం ద్వారా 200 కోట్ల సార్లు మహిళలు ప్రయాణం చేశారని తెలంగాణ ఆర్టీసీ మంగళవారం ప్రకటించిన నేపథ్యంలో బుధవారం గోదావరిఖని బస్ స్టేషనులో డిపో మేనేజర్ నాగభూషణం ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్టీసీ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ కర్తవ్యం అని తెలిపారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. మహిళలకు అసలైన గౌరవం అని సంతోషం వ్యక్తం చేశారు. మహిళల ఉచిత ప్రయాణ



విలువ సుమారు రూ. 6,700 కోట్లు పైచిలుకు ఉంటుందని తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో భాగస్వాములైన ఆర్టీసీ కార్మికులకు, ఉద్యోగులకు, యాజమాన్యాలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

**జవహర్ నగర్ లోని లోతట్టు ప్రాంతాల పలు కాలనీలను సందర్శించిన.**

## మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,





**జవహర్ నగర్, జూలై 23:(వార్తా ప్రభ)** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు అయినా పాపయ్య నగర్ తో పాటు పలు కాలనీలో పర్యటించిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్. రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జెసిబి సహాయంతో నీటిని పంపే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. జవహర్ నగర్ మున్సిపాలిటీలో నిధుల కొరత ఉండడంతో ఈ లోతట్టు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కల్పించలేకపోతున్నామని అయినప్పటికీ తాత్కాలిక మరమ్మత్తులతో కొంత ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని చేస్తామని తెలిపారు.పాపయ్య నగర్ కాలనీ ప్రజలతోపాటు అనేక కాలనీ ప్రజలకు రెడ్డిశెట్టి శ్రీనివాస్ ప్రతి సంవత్సరం అండగా నిలుస్తూ వారి ఇబ్బందులను పరిష్కరిస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమానికై ఎల్లవేళలా కృషిచేస్తా

**: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ జూలై 23 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

## కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందింది

**టిఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జులై 24 (వార్తాప్రభ):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు.నందినగర్ లోని ఆయన నివాసం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి కేటీఆర్ 49వ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా కలిసి విష్ చేశారు. అలాగే కేటీఆర్ దంపతుల ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు.కేటీఆర్, ఆయన భార్య శైలిమతో కూడిన గీచిన చిత్ర పటాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు.రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని,విశ్వనగరం గా మార్చారని కొనియాడారు.పేదల కోసం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంతో అండగా నిలిచారాని గుర్తు చేశారు.తన జన్మదినం సందర్భంగా ఖర్చులు పెట్టకుండా..గిఫ్ట్ లు తనకు ఇవ్వొదని,అదే డబ్బులతో పేదలకు సహాయం చేయాలి అని పార్టీ నేతలకు సూచించారని తెలిపారు.తాను సైతం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో పాల్గొని అందరికి ఆదర్శంగా నిలిచారాని చెప్పారు.పార్టీ నేతలు సైతం పేదలకు సహాయం చేస్తూ అండగా నిలవాలని రవీందర్ యాదవ్ సూచించారు.వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, పేదలకు తమ వంతు సహాయ సహకారం అందించాలని కోరారు.రానుంది భారాస ప్రభుత్వమేనని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఎడిటోరియల్

## అన్ని చూసిన తరువాతనే వేటు...ఇదే పవన్ పొలిటికల్ రూట్

జనసేనలో ఇటీవల కాలంలో వరుస సస్పెన్షన్లు మంట పుట్టించాయి అదేంటి ఒక్క మాటకే అలా పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పెద్ద శిక్ష విధించేశారే అని అంతా అనుకోవడం మొదలుపెట్టారు. మాట్లాడితే వేటా ఇదెక్కడి చోద్యం అని ముక్కున వేలు వేసుకున్న వారు కూడా ఉన్నారు. మరి కొందరు అయితే ఇలా వేటు వేసుకుంటూ వెళ్తే ఇబ్బందే మరి అని వ్యాఖ్యానించారు. ఇంతకీ జనసేనాని పవన్ కళ్యాణ్ నోరు విప్పితే వేటు వేస్తున్నారా ఆయన పార్టీలో గొంతుకలను మాట్లాడనీయడం లేదా తొందరగా సస్పెన్షన్లు చేస్తున్నారు అంటే వారికి అన్యాయం జరుగుతోంది కదా వారి గోడు వినేవారు లేరా అన్న చర్చ సైతం సాగుతోంది. దానికి పవన్ తనదైన శైలిలో బదులిచ్చారు. ఇంకా చెప్పాలీ అంటే వేగంగా వేటు వేస్తున్నారు అన్న దాని మీద ఆయన మౌనం వీడారు. వేటు వేయడంలో తొందర పడటం లేదు అని ఆయన చెబుతున్నారు. హద్దు ఎవరైనా మీరితే మాత్రం తప్పనిసరిగా చర్యలు ఉంటాయని అన్నారు. ఒక నాయకుడి మీద వేటు పడే ముందు ఆయనకు చాలా సమయం ఇస్తున్నామని చెప్పారు. వారికి చెప్పాల్సింది చెబుతున్నామని అక్కడికీ మారకపోతే మాత్రం కచ్చితంగా సస్పెన్షన్ చేయడమే మార్గం అని ఆయన అంటున్నారు. ఈ విషయంలో తాను కఠినంగానే వ్యవహరించాల్సి ఉంటుందని చెప్పారు. ఎందుకంటే తాను జనసేనను కొన్ని సూత్రాలు అధారంగా నడుపుతున్నాను అని చెప్పారు. అంతే కాదు పార్టీ అంటే కొన్ని నియమాలు నిబంధనలు ఉంటాయని ఆయన అంటున్నారు. ప్రతీ ఒక్కరూ వచ్చి అధికారం కోసమో మరో దానికోసమో ఆలోచిస్తూ చేతులు దులుపుకుంటే కనుక పార్టీని నడపడంలో అర్థం లేదని ఆయన అన్నారు. అపుడు ఏకంగా పార్టీని మూసివేయడమే మంచిదని ఆయన అన్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు కానీ మరెవరు కానీ పార్టీ లైన్ లోనే నడవాలన్నది విధానంగా ఉందని చెప్పారు. అలా చేయకుండా ఎవరైనా గీత దాటితే కఠినంగా వ్యవహరించడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఇక కూటమి ప్రభుత్వంలో తాను ఉప ముఖ్యమంత్రిగా ఎంతో సంతృప్తిగా ఉన్నాను అని ఆయన అన్నారు. నిజానికి ఈ ప్రశ్న పవన్ కే షాకింగ్ గా ఉందిట. అలా ఎందుకు అన్నదే ఆయన జవాబు. తాను ఎక్కువగా మౌనాన్ని ఆశ్రయిస్తాను అని ఆయన చెప్పారు. అయితే తన మౌనానికి రకరకాలైన అర్థాలు వెతుకుతూ ఉంటారని ఆయన చెప్పుకొచ్చారు. తాను కీలక పదవిలో ఉన్నా తరచూ మాట్లాడాల్సినది ఏదీ లేదని ఆయన అన్నారు. అవసరం అయినపుడు కచ్చితంగా తాను మాట్లాడుతాను అని ఆయన చెప్పారు. అలా బయటకు వచ్చి మాట్లాడిన సందర్భాలలో కూడా తాను పూర్తిగా సంతృప్తి చెందే దేని మీద అయినా స్పందిస్తాను అన్నారు. మరో వైపు వైసీపీ అధినేత జగన్ రప్ప రప్ప వ్యాఖ్యాల గురించి పవన్ రియాక్ట్ అయ్యారు. ఇప్పుడు మనం అంతా ప్రజాస్వామిక యుగంలో ఆధునిక యుగంలో ఉన్నామని అన్నారు. అయితే జగన్ అండ్ కో మధ్యయుగంలో ఇంకా జీవిస్తున్నామని అనుకుంటున్నారా అని పవన్ ప్రశ్నించారు. అలా అయితే వారు బయటకు వచ్చి ఏమి చేయగలరో చేయనివ్వండి అని పవన్ అన్నారు. అపుడు జనాలు కూడా తాము ఏమి చేయగలమో చేసి చూపిస్తారని చెప్పారు. రాజకీయ ప్రత్యర్థులను పొడిచి నరికి చంపుతామని అంటే ప్రజలు సహించి ఊరుకుంటారా అని పవన్ ప్రశ్నించారు. సమాజానికి సంఘానికి వ్యతిరేకమైన చర్యలకు ఎవరు దిగినా అది తప్పు. దానిని సమాజం ఎపుడూ సహించేది ఉండదని పవన్ అన్నారు. మొత్తానికి పవన్ చాలా విషయాల మీద తన మనసుని విప్పేశారు. ఎవరికైనా ఎనీ డౌట్స్.

## జర్నలిస్టులకు అండగా ఉంటా

**మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**
**చైర్మన్ కి ఏపిఎంపిఏ సత్కారం**



**ఇబ్రహీంపట్నం, జూలై 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** జర్నలిస్టు సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ వారికి ఎప్పుడూ అండగా ఉంటానని అన్నారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. చైర్మన్ గా ఎన్నికైన చెన్నుబోయిన చిట్టిబాబు ని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపిఎంపిఏ) రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ మున్సిపల్ కార్యాలయం లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏపిఎంపిఏ సభ్యులు చైర్మన్ చిట్టిబాబు కి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం తొ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. తప్పకుండా జర్నలిస్టు సోదరులందరికీ అండగా ఉంటానని ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు చిట్టిబాబు. ఈ కార్యక్రమంలో ఏపిఎంపిఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హాఫిజ్ ఖాద్రీ, నియోజకవర్గ అధ్యక్షులు సోమవరపు చిట్టిబాబు, సెక్రటరీ క్రాంతి, రహీమ్, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది ఎమ్మెల్యే కామినేని.



**కైకలూరు జూలై 23 (వార్తా ప్రభ)** ఈరోజు గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం, కైకలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని గారు మాట్లాడుతు పంచాయితీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కలిసికట్టుగా పనిచెయ్యాలని అన్నారు. అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబ్ దొంగలు.... ముగ్గురు మైనర్లు.

**10 లక్షల రూపాయల విలువచేసే వెండి, బంగారం చోరీ**



**మచిలీపట్నం జూలై 23: :(వార్తా ప్రభ ప్రతినిధి)**సోషల్ మీడియా మంచికన్నా ఎక్కువ చెడుకు ఉపయోగపడుతుంది అనడం ఇది ఒక నిదర్శనం. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అయినా యూట్యూబ్ చూసి దొంగతనం నేర్చుకున్న మైనర్లు. ఇటీవల మచిలీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పలుచోట్ల దొంగతనాలకి పాల్పడిన మైనర్ దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మచిలీపట్నం పాండురంగ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న బాలురు చోరీకి పాల్పడ్డారు. చోరీ చేసిన బంగారం, వెండి విలువ 10,20,000/- రూపాయలుగా పోలీసులు నిర్ధారించారు. శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన మైనర్లు చోరీకి పాల్పడటం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. దొంగతనంకు పాల్పడిన మైనర్లను అదుపులోకి తీసుకొని, విశాఖపట్నం జువైనల్ కి తరలించారు. జువైనల్ కాన్ఫ్లిక్ట్ విత్ లా క్రింద మైనర్లను విశాఖపట్నం తరలిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చిన్నతనం నుండే జల్సాలకు అలవాటు పడిన మైనర్ బాలురు నగరంలో దొంగతనానికి పాల్పడుతున్నారు. దొంగతనంకు పాల్పడిన వ్యక్తులు పట్టుకోవడానికి పోలీసులు మూడు బృందాలకు ఏర్పడి విచారణ చేపట్టారు. విచారణలో పాండురంగ పాఠశాల చదువుతున్న విద్యార్థులు దొంగతనంక పాల్పడుతున్నారని తెలుసుకొని పాఠశాల వద్ద దొంగలను అదుపులోకి తీసుకున్నారు. సుమారు 10 లక్షలు విలువైన బంగారు, వెండి వస్తువును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలు క్రమం తప్పక పాఠశాలకు వెళ్తున్నారా? లేదా? అని, వారిని ఎప్పుడూ ఒక కంట కనిపెట్టాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలు నేర ప్రవృత్తికి అలవాటు పడకుండా బాధ్యతాయుతంగా ఉంటున్నారా? లేదా? అని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, తమ పిల్లలు చెడుసావాసాలకి దూరంగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని, డీఎస్పీ కోరారు. దొంగతనం ఛేదించిన పోలీసులకి డీఎస్పీ రాజా ఒక్కొక్కరికి 5000/- రూపాయలు రివార్డు అందించారు. రాబర్ట్ సన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు, మచిలీపట్నం ఎస్ఐ బి ప్రభాకర్ రావు, మచిలీపట్నం కానిస్టేబుల్ బి శ్రీనివాసరావు, బందర్ సబ్ డివిజన్ క్రైమ్ సిబ్బంది జె శ్రీనివాస్, కే శ్రీనివాస రావు, జి కోటేశ్వరరావు, జి రామకృష్ణ లను డీఎస్పీ రాజా ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందించారు.

## చేజర్లలో ముగిసిన యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

**పలు సమస్యలపై డిమాండ్ చేస్తున్న చేజర్ల యుటిఎఫ్ నాయకులు**





**చేజర్ల జూలై 23 (వార్తాప్రభ)** మండలంలోని యూటీఎఫ్ యూనియన్ బృందం గత రెండు రోజులుగా ఉపాధ్యాయులందరిని కలిసి యు.టి.ఎఫ్ యూనియన్ సభ్యులుగా తిరిగి చేర్చుకోవడం జరిగినది. విద్యార్థుల రోల్ పెంచిన పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు సహోపాధ్యాయులను యూనియన్ నాయకులు అభినందించారు. బోధనేతర కార్యక్రమాలను తగ్గించాలని వివిధ రకాల యాప్ ల భారం నుండి విముక్తి కలిగించాలని గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్స్ డిఏ అరియర్స్ చెల్లించాలని ఐఆర్ ప్రకటించాలని ఇటీవల జరిగిన బదిలీలలో రిలీవర్ వచ్చినా కూడా రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని జీతాల సమస్య పరిష్కరించాలని ఎంటిఎస్ ఉపాధ్యాయుల రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నాగినేని రమణయ్య ఆర్ వెంకట కృష్ణారెడ్డి మాదాల రవిబాబు ఏ.వెంకటేశ్వర్లు సుబ్రహ్మణ్యం యన్. బుజ్జయ్య షేక్ మస్తాన్ భాష శ్రీరాములు బి వెంకటరత్నం సునీల్ మరియు యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని లకు మేమున్నాం అనే భరోసా ఇస్తున్న ఏ బి వి పి

- విద్యార్థి సంఘాలు మధ్య తారాస్థాయికి చేరిన భాద్యతాయుత చర్యలు
- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) విజయవాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాల వద్ద ఎన్ ఎస్ యు ఐ దిష్టిబొమ్మను దగ్ధం



**విజయవాడ పశ్చిమ జూలై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజకీయ పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం, జెండా దిమ్మలు ధ్వంసం, పరస్పర దాడులు మనం నిత్యం చూస్తున్నాము. కానీ విద్యార్థి సంఘాలు మధ్య కూడా భేదాభిప్రాయాలు నేడు తారాస్థాయికి చేరుకున్నాయి. అలాంటి తరుణంలో విజయవాడలో ఎన్ ఎస్ యు ఐ దిష్టి బొమ్మని ఎస్ ఆర్ ఆర్ కళాశాల వద్ద ఏ బి వి పి నాయకులు బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ దుర్గారావు మాట్లాడుతూ కాంగ్రెస్ యొక్క విద్యార్థి విభాగ మైనటువంటి ఎన్ ఎస్ యు ఐ ఆడపిల్లలపై అత్యాచారాలు చేయడమే పరమావధిగా పెట్టుకుని ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. గడిచిన 10 రోజులలోనే ఒడిశాలో ఎన్ఎస్యుఐ నాయకుల కబంధహస్తాల్లో ఇద్దరు విద్యార్థునుల యొక్క జీవితాలు బలైపోయాయని ఒకరిని ప్రొఫెసర్ తో పాటు కలిసి లైంగిక వేధింపులకు గురి చేయగా ఆ విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా అది మరువకు ముందే ఎన్ ఎస్ యు ఐ ఒడిస్సా రాష్ట్ర అధ్యక్షుడు ఉదిత్ ప్రధాన్ యొక్క నిర్వాకం బయటపడింది 19 ఏళ్ల ఇంజనీరింగ్ జరుగుతున్నటువంటి విద్యార్థిని భోజనానికి అని చెప్పి తీసుకెళ్లి కూల్ డ్రింకులో మత్తుమందు కలిపి అత్యాచారానికి పాల్పడినటువంటి ఘటన చోటు చేసుకోగా అతన్ని ఒడిస్సా పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. విద్యార్థి సంఘం పేరుతో విద్యార్థులకు నేర్పించేది ఆడపిల్లలపై అఘాయిత్యాలు చేయడమా అని ప్రశ్నించారు. రాజంగాన్నీ రక్షించాలి అని చెప్పుకునే రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో ఎన్ ఎస్ యు ఐ యొక్క ఆగడాలను అడ్డుకట్ట వేయాలంటే భారత ప్రభుత్వం వెంటనే ఎన్ ఎస్ యుఐ ని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మురళి, భాష, రిషి,రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ కళాశాలలో ప్లేస్మెంట్ అవకాశాలు,పరిశ్రమలో నైపుణ్యాలపై ప్రత్యేక సదస్సు



**విజయవాడ పశ్చిమ జూలై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వన్ టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)లో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో, హిందుస్థాన్ యూనిలీవర్ కంపెనీలో సేల్స్ డైరెక్టర్గా పనిచేస్తున్న నవధీర్‌చిట్టా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన “ప్లేస్మెంట్ అవకాశాలు మరియు పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలు” అనే అంశంపైయం.బి.ఏ విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. ఆయన మాట్లాడుతూ నేటి ఉద్యోగ విపణిలో, నియామకాలను పొందడంలోసాంకేతిక మరియు మృదువైన నైపుణ్యాల సమ్మేళనం చాలా ముఖ్యమైనది. కీలకమైన సాంకేతిక నైపుణ్యాలలో డిజిటల్ అక్షరాస్యత,డేటా విశ్లేషణ మరియు పరిశ్రమ-నిర్దిష్ట సాఫ్ట్వేర్లో నైపుణ్యం ఉన్నాయి. కమ్యూనికేషన్, అనుకూలత, సమస్య పరిష్కారంమరియు జట్టుకృషి వంటి మృదువైన నైపుణ్యాలు కూడా అంతే ముఖ్యమైనవని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధోరణులు, ఉద్యోగఅవకాశాలు, కార్పొరేట్ రంగంలో ఉన్న పోటీ మరియు విద్యార్థులు అభివృద్ధి చేయాల్సిన వ్యక్తిగత నైపుణ్యాలపై స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ సి.ఎ. చిట్ట అమర్ సుధీర్ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణకుమార్ , యం.బి.ఏ విభాగాధిపతి శ్రీనివాస్ మూర్తి గారు, మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. వారు అతిథినిఆహ్వానించి, విద్యార్థులకు ఉపయుక్తమైన సమాచారాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## అన్న క్యాంటీన్లో ఎటువంటి మరమ్మతులు ఉండరాదు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ జూలై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర పరిధిలో గల అన్న క్యాంటీన్లలో ఎటువంటి మరమ్మత్తులు ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం బుధవారం సాయంత్రం గాంధీజీ మహిళా కళాశాల వద్దగల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లో విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని, ఎక్కడ మరమ్మతులు వచ్చినా వెంటనే పూర్తి చేసి ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, ఎటువంటి నిర్మాణ మరమ్మతులైన త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్లను పరిశీలించి ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, ఆహారంలో నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ కచ్చితంగా ఉండేటట్టు చూసుకోవాలని అన్నారు.

## రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి






**చేజర్ల జూలై 23 (వార్తాప్రభ)** మండలంలోని పెరుముళ్లపాడు గ్రామంలో పొలంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. హిమబిందువు మాట్లాడుతూ వరి పొలాలలో ఎకరానికి యూరియా మూడు బస్తాలు కంటే ఎక్కువగా వాడకూడదని తెలియపరిచారు. అలాగే ఒక ధాపా యూరియా తగ్గించి నానో యూరియాను పిచికారీ చేసుకున్నట్లయితే రైతుకు ఖర్చు తగ్గి అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలియ జేశారు. అలాగే పంట వేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత విఎఎ మమత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ పై అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు.



**మచిలీపట్నం జూలై 23: :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిత్యం వినియోగదారుల తో రద్దీగా ఉండే మచిలీపట్నం డీమార్ట్ మహిళల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్ పై అవగాహన కల్పించిన మచిలీపట్నం మహిళ పోలీస్ స్టేషన్ పోలీసులు. బుధవారం డీమార్ట్ మహిళా వినియోగదారులకు, సిబ్బందికి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు. ఈ సందర్భంగా ప్రతి మహిళ శక్తి యాప్ ను కలిగి ఉండాలని పోలీసులు పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ముఖ్యంగా మహిళలతో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయించి దాని ఉపయోగాన్ని తెలిపారు. ఆపద సమయంలో మహిళలు శక్తి యాప్ ను ఉపయోగించి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. అత్యవసర సమయంలో శక్తి యాప్ ను మహిళలు ఉపయోగించుకోవాలని పోలీసులు కోరారు.

## నదీ తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కృష్ణానది పరీవాహక ప్రాంతాలను పరిశీలించిన ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు**



**ఇబ్రహీంపట్నం, జూలై 23(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణ నది ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు. బుధవారం రెవెన్యూ అధికారులతో కలిసి కృష్ణా నది పరీవాహక ప్రాంతాలను పరిశీలించారు. మత్స్యకారులను చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. అదేవిధంగా లాంచి ప్రయాణం నిలిపివేయాలని ఆదేశించారు. కృష్ణానది సమీపంలోని ఇళ్లల్లో ప్రజలు, లంక ప్రాంత ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు అందించాలని ఆదేశించారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ ఇన్ స్పెక్టర్ మనోజ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ఉపయోగాలు



**ఇబ్రహీంపట్నం, జూలై 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండలంలోని కేతనకొండ మరియు కోటికలపూడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ కుమారీ ప్రకృతి వ్యవసాయం వల్ల ఉపయోగాలు రసాయన ఎరువుల పురుగుమందులు వినియోగం వల్ల దుష్ప్రభావాలు, దుష్ఫలితాలు గురించి రైతులకి స వివరంగా తెలపడం జరిగింది. పీఎం ప్రణామ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తెలిపి నానో యూరియా మరియు నానో డిఏపి వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మౌనిష ఎఫ్ టి సి, స్థానిక తహసిల్దార్ , స్థానిక సర్పంచ్ కేతనకొండ, ఉద్యానవన శాఖ అధికారి వేణుమాధవ్ , ప్రకృతి వ్యవసాయం స్టాఫ్ హసీనా, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసాద్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# గొల్లపూడి బై పాస్ రోడ్డు పక్కన వైసీపీ పాలనలోనే ఫుడ్ కోర్టుకు ఆమోదం

- ఆనాడు అభివృద్ధి కోసం పనులు.... నేడు కూటమి ప్రభుత్వం చేస్తుంటే తట్టుకోలేని వైసీపీ నాయకులు
- పోతిన మహేష్ తీరుపై కూటమి కార్పొరేటర్ల ధ్వజం

**విజయవాడ పశ్చిమ జూలై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల ఎమ్మెల్యే సుజనా చౌదరి పై వైసీపీ నేత పోతిన మహేష్ చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ నియోజకవర్గ కూటమి కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.పశ్చిమ నియోజకవర్గ కూటమి కార్పొరేటర్లు పోతిన వెంకట మహేష్ వ్యాఖ్యలు ఖండించారు.పశ్చిమ నియోజకవర్గం 45 వ డివిజన్ సితార సెంటర్ లో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు పై పోతిన మహేష్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. వాస్తవానికి ఈ ఫుడ్ కోర్ట్ కు రెండేళ్ల క్రితమే అనుమతులు వచ్చాయనిఅప్పుడు అనుమతులు వచ్చిన సమయంలో అధికారంలో ఉన్నది వైసీపీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.గతంలోనే అక్కడ నేషనల్ హైవే ను ఆనుకొని అనధికారికంగా అడ్డగోలుగా చాలామంది వ్యాపారాలు చేసి అక్రమాలకు పాల్పడిన విషయం పోతిన మహేష్ తెలుసుకోవాలి..అపుడు అలాంటి వారి నుంచి పోతిన మహేష్ కు ఏమైనా ముడుపులు అందాయేమో ఆయనకే తెలియాలి. అభివృద్ధి ని అడ్డుకోవడం కోసమే పోతిన మహేష్ లాంటి వాళ్ళు ఆ ఫుడ్ కోర్ట్ లు బార్ లు, మందు షాప్ లకు మంచింగ్ కోసం అని నోటిదురుసు మాటలు మాట్లాడుతున్నారని వారంతా ధ్వజమెత్తారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టి పెట్టారనిఅక్కడ రోడ్డు విస్తరణ, డ్రెయిన్ల మరమత్తులు చేయాల్సి ఉంది కాబట్టి వాటి మీద కూడా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సుజనా చౌదరి ది కేవలం అభివృద్ధి మంత్రమే తప్ప వైసీపీ నాయకుల మాదిరిగా నీచ రాజకీయాలు చేయరు అన్న విషయం ప్రజలందరికీ తెలుసు. ప్రతి కార్యక్రమంలోనూ వైసీపీ ప్రజాప్రతినిధులను కూడా భాగస్తులు కావాలని కోరడం ఆయన హుందాతనం అని తెలుసుకోవాలని సలహా ఇచ్చారు.నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకే పోతిన మహేష్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే సుజనా చౌదరి పై ఇష్టారాజ్యంగా నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు



బుల్లా విజయ్ కుమార్, మైలవరపు మాధురి లావణ్య , మరుపిళ్ళ రాజేష్, అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, మైలవరపు రత్నకుమారి దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు, టీడీపీ సీనియర్ నేత మైలవరపు కృష్ణ పాల్గొన్నారు ..

## సిపిఐ మండల కార్యదర్శి కోమారికి సన్మానించిన మిత్ర బృందం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23: :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, సీతంపేట బంజరలో జరిగిన సిపిఐ సుజాతనగర్ నాలుగవ మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైన కోమారి వీర హనుమంతరావు ఈ సందర్భంగా మిత్రబృందం ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ నందు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ నిస్వార్థ భావంతో నిబద్ధతగల నాయకుడిగా కొనసాగుతున్న కోమారి సిపిఐ మండల కార్యదర్శిగా ఎన్నిక కావడం అర్శించదగ్గ విషయమని, సుజాతనగర్ మండల ప్రాంతానికి మొట్టమొదట సిపిఐ జెండాను పరిచయం చేసిన వ్యక్తి అమరజీవి" కోమారి రామయ్య అని" వారి రాజకీయ వారసుడిగా కోమారి పార్టీ ఎదుగుదల కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్, ఏఐటీయూసీ సుజాతనగర్ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సుజాతనగర్ మండల అధ్యక్షులు వీర్ల దుర్గాప్రసాద్, కలబోయిన మోహన్, కనకం సతీష్ పాల్గొన్నారు

## రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్మనీష్ కుమార్ సిన్హా ను కలిసిన శాసనసభ్యులు తాతయ్య



**జగ్గయ్యపేట జులై 23 (వార్తప్రభ)** నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సంబంధిత సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఈరోజు రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ను భేటీ అయ్యారు.గతంలో రవాణా మంత్రిని కలిసి సమస్యలను వివరించిన తాతయ్య, ఈసారి ట్రాన్స్పోర్ట్ కమిషనర్కు వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం జగ్గయ్యపేట నుండి విజయవాడ నున్న వరకూ వెళ్లాల్సిన అవసరం వల్ల వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు వివరించారు. డ్రైవర్ల జీతాలు, ఆయిల్ ఖర్చులు, సమయ నష్టంతో పాటు దీని వల్ల ప్రజలకు ఆర్థిక భారమైతుందని వివరించారు.ఈ అంశాన్ని గమనించిన కమిషనర్ స్పందిస్తూ, ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రాజెక్టు అయినప్పటికీ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో జగ్గయ్యపేటలోనే ఫిట్నెస్ సర్టిఫికేట్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతవరకూ తాత్కాలికంగా ట్రాక్టర్లు మరియు ఆటోలు కోసం జగ్గయ్యపేటలోనే ఫిట్నెస్ సర్టిఫికేట్ ప్రక్రియ పూర్తి చేయడానికి అనుమతులు ఇస్తామని తెలిపారు.ఈ సందర్భంలో తాతయ్య స్పందిస్తూ ప్రజల ఇబ్బందులు గమనించి వెంటనే స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజా సంక్షేమమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు.

## వైసిపి జిల్లా అధ్యక్షులు డిఎన్ఆర్ ను కలిసిన నూతనంగా నియమితులైన, మండవల్లి మండల మరియు జిల్లా అనుబంధ విభాగ కమిటీ సభ్యులు.

**మండవల్లి జులై 23 (వార్తా ప్రభ)** ఈ రోజు సాయంత్రం ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ని, కైకలూరు ఏలూరు రోడ్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన మండవల్లి మండల జిల్లా అనుబంధ విభాగ కమిటీలలో సభ్యులు.యువజన విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా గొంతు పులుగు వంశి, మహిళా విభాగ కార్యదర్శిగా అర్జ విజయ దుర్గ, ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా సాక జసంత, రైతు విభాగ ఉపాధ్యక్షులుగా గుడివాడ వీర రాఘవయ్య(తంబీ స్వామి), బి. సి సెల్ కార్యదర్శిగా బోణం శేషగిరి,యస్. సి సెల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా దాసరి శ్యాం కుమార్, క్రిస్టియన్ మైనారిటీ విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా గోవాడ శేఖర్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా బొమ్మనబోయిన రాజేష్,అంగన్వాడి విభాగ కార్యదర్శిగా తేరా జ్ఞానవతి,ఐ. టి విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా దేవరకొండ సతీష్, సోషల్ మీడియా విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా వల్లూరు చైతన్య వర్మ, వికలాంగుల విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా పొంగులేటి బాలస్వామి, డాక్టర్స్ విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా గుంపుల లాజరు, గ్రీవెన్స్ సెల్ విభాగ కార్యదర్శిగా బావిశెట్టి స్వామి,బూత్ కమిటీ విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా కాళీ సోనీ నూతనంగా నియమితులైన సందర్భంగా డిఎన్ఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి%డ% మండవల్లి మండలం ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్(రాము), రాష్ట్ర ఎస్సీ విభాగ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు,మండవల్లి మండల పార్టీ అధ్యక్షులు బేతపూడి ఏసేపు రాజు, కనుమూరి వాసు రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వెల్లటూరులో ఘనంగా యల్లారమ్మ తల్లికి సారే సమర్పణ:






**చెరుకుపల్లి మండలం జూలై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వెల్లటూరు గౌడ పాలెం వాకా వారి ఇలవేల్పు ఎల్లారమ్మ తల్లికి మేళ తాళాలతో భాజా భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించి బుధవారం సారె సమర్పించారు. గ్రామంలోని పరివారదేవతలందరికి కూడా పసుపు కుంకాలు చీర జాకెట్లు సద్ది నైవేద్యాలు ప్రసాదాలు నమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ రక్షకులుగా ఉన్న గ్రామదేవతలను పూజించటం వల్ల పాడి పంటలు కలిగి సకల శుభాలు కలుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వాకా వెంకటనారాయణ,భద్రయ్య, అంకమ్మ రావు ,ఆరేపల్లి సుధాకర్, సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు క్రాప రవికుమార్ పొన్నపల్లి సత్యనారాయణ జంజనం హేమశంకరరావు పడమట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదం కోసం కాంగ్రెస్ సర్కారు మడమ తిప్పని పోరాటం చేస్తుంది

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



**కూకట్ పల్లి జూలై 23 (వార్తాప్రభ):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూత్ ఐకాన్ చూసి యువత రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి చూపిస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బుధవారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బిసిలపై నిబద్ధత లేదని బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అంటుండు, బీఆర్ఎస్, బీజేపీ ఒకే తానూ ముక్కలని బిఆర్ఎస్ సపోర్ట్ తో గెలిచిన బీజేపీ ఎంపీలకు సిగ్గు ఉంటే బిసి బిల్లుకు సపోర్ట్ చేయాలని, మోడీ తెలంగాణ పై విషం చిమ్ముతూ సహరించట్లేదని, ఇప్పటికైన బీజేపీ నేతలు జిత్తులు మానండన్నారు. రాష్ట్ర అభివృద్ధి లో బాగస్వామ్యులు కావాలంటున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలుచేసే నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చూపుతోందని, బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోవడంతో పాటు కార్యకర్తలకు కూడా గమ్యం లేకుండా పోయిందన్నారు, పార్టీలో అధికారం కోసం లోపాయికారిగా పోరు కొనసాగుతోందని, ప్రజల సమస్యలపైన వారికి దృష్టి లేకుండా పోయిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమానికి చేసిన పనులు ఏమిటో చెప్పాలని, బీసీలపై ప్రేమ ఉంటే బీసీ నేతను పార్టీ అధ్యక్షుడిగా నియమించాలన్నారు. ఇప్పటి పరిస్థితిని గమనిస్తున్న ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నో కష్టాలను ఎదుర్కొని అధికారంలోకి వచ్చిందన్నారు. పార్టీలో వ్యక్తిగత కోపాలు, ఫిరాయింపులకు చోటు లేకూడదని ఇతర పార్టీలు తమ ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నిస్తున్నాయన్నారు. కార్యకర్తలు అపోహలకు లోనుకాకుండా పార్టీ పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని తెలిపారు. కేటిఆర్ కల్లు తాగిన కోతిలాగా మాట్లాడుతుండనీ, కేటిఆర్ కు చెప్పుదెబ్బలు తప్పవని అన్నారు. సొంత చెల్లె కవితే కేటిఆర్ మాట వినట్లేదనీ, ముఖ్యమంత్రి పై కేటిఆర్ భాషను సరిదిద్దుకోవాలన్నారు.కవిత చేసిన లిక్కర్ దందా దేశంలో ఎవరు చేయలేదన్నారు. కేటిఆర్ ,హరీష్ రావు మాటలు చూస్తుంటే రంగులు మార్చే ఊసరవెల్లి లు కూడా సిగ్గు పడతాయి అన్నారు. రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ లో ఉండు అని కవిత అంటుంది. అభివృద్ధి కోసం మడమ తిప్పని యోధుడు లాగ ఎన్ని సార్లు అయినా డిల్లికి పోతాడు, మీలాగా అవినీతి సొమ్ముతో కొనుక్కున్న సొంత ఫ్లైట్ లో డిల్లికి పోవట్లేదు కదా, కేటిఆర్ కు గర్వమే కాదు నోటి దూల, అహంకారం, బలుపు తో అధ:పాతాళానికి పోయిందని అన్నారు.కేసీఆర్ కుటుంబంలో నెలకొన్నఅంతర్గత కుమ్ములాట వల్ల రాష్ట్రంలో అశాంతి నెలకొంటున్నది అని, మొదట మీ కుటుంబ సమస్యలను పరిష్కరించుకోలేని మీరు రాష్ట్ర సమస్యలను ఏం పరిష్కరిస్తారని ఎద్దేవా చేసారు. బీఆర్ఎస్ హయాంలో రేవంత్ రెడ్డి, కోదండరెడ్డి, మందకృష్ణమాదిగ వంటి వారిని అరెస్టు చేసిన మీకు ఇవాళ కేసులు, అరెస్టులు అంటే ఎందుకు భయపడుతున్నారన్నారు. లక్షల కోట్లు దోచుకున్న దొంగలు మీరే బయట తిరుగుతుంటే తెలంగాణ సమాజం మిమ్మల్నెందుకు సహించాలనీ, మిడిమిడి జ్ఞానంతో కాళేశ్వరం కట్టారని ఇప్పుడు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారన్నారు. కాళేశ్వరం ఇంత గొప్ప ప్రాజెక్టు అని చెప్పుకున్న వారు ఇప్పుడు ఆ గొప్పతనం మాదే అని చెప్పుకోవడానికి ఒక్కరూ ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్ర ఆర్థిక వెసులుబాటు లేని కారణంగానే కొన్ని పథకాల అమలు ఆలస్యం అవుతోందని, త్వరలోనే అన్ని పథకాలు అమలు అవుతాయని అన్నారు. తొమ్మిదేళ్లుగా మీరిచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇవాళ కాంగ్రెస్ హామీలపై మాట్లాడితే నడువదు అని అన్నారు. బంగారు తెలంగాణ ఏమో గాని రాష్టాని అప్పుల అప్పులపాడు చేసిండు చింతమాడక చింటూ కాక రాష్ట్రాన్ని దివాలా తీసిండు 10 సంవత్సరాలలో ఏది చేసినా స్కాములు తప్ప అభివృద్ధికి నోచుకోలేదు తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఇదేనా దోచుకోవడానికి దాచుకోవడానికా ప్రశ్నిస్తుంది తెలంగాణ ప్రజానీకం అని అన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించేలా రాహుల్ గాంధీ ఆలోచన చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఆలోచనలతో నిబద్ధత తో కులగణన చేసిండు, బిసి బిల్లు కోసం సీఎం రేవంత్ మడమ తిప్పని మాట తిప్పని పోరాట యోధుడుగా పోరాటం చేస్తుండు, రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు..

## రోడ్డు పై కంప చెట్లు తొలగింపు



**వత్సవాయి జులై 23 (వార్తప్రభ)** మండలం లోనిపెద్ద మోదుగపల్లి గ్రామంకు వెళ్ళు రహదారి పక్కన చెట్లు బాగా పెరిగి రోడ్డు మీదకు చేరి రహదారి కనిపించక రైతులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య దృష్టికి అసౌకర్యం కలిగిస్తున్న సమస్యను తీసుకువెళ్లగా వారు సహృదయంతో రాంకో సిమెంట్ కంపెనీ తో మాట్లాడి జెసిబి నీ పంపడం జరిగింది.రోడ్ మీదకు వచ్చిన చెట్ల ను జెసిబి ద్వారా తొలగిస్తు0డగా గ్రామ టీడీపీ నాయకులు పర్యవేక్షిచారు.శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి, రాంకో కంపెనీ వారికీ మంగొళ్ళు పెద్దకాలువ నుండి గ్రామం వరకు రోడ్ ప్రక్కన జంగిల్ క్లియరెన్స్ కు సహకరిస్తున్నందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు టీకే పాడులో లేగ దూడల ప్రదర్శన

**చేజర్ల జూలై 23 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని తూర్పు కంభంపాడు గ్రామం నందు గురువారం ఉదయం 8:00 గంటలకు పశుసంవర్ధక శాఖ మరియు జిల్లా పశుగణాభి వృద్ధి సంఘం ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం జరగుతుందని చేజర్ల పశు వైద్యాధికారి డాక్టర్ పి.రాజేష్ తెలిపారు.ఈ లేగ దూడల ప్రదర్శన కార్యక్రమానికి చేజర్ల పశు వైద్యశాల సిబ్బందితో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం వారు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## ఏపీఎంపిఏ జిల్లా కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాశరావు ని పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామ్ యాదవ్



**జగ్గయ్యపేట జులై 23 (వార్తప్రభ)**ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాశరావు మాతృ మూర్తి,కల్యాణపు సీతమ్మ, సోదరుడు ఇటీవల స్వర్గస్థులు అయ్యారు. ఈ సందర్భంగా ఏపి ఎంపిఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామ్ యాదవ్ జగ్గయ్యపేట సూర్య ప్రకాశరావు స్వగృహంలో ఆయన ని పరామర్శించి సీతమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఏ కార్యక్రమం లోరాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య, జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నా వంశీ, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి గడ్డం రాంబాబు యాదవ్, మైలవరం నియోజకవర్గం అధ్యక్షులు సోమవరపు చిట్టిబాబు, కిరణ్, వెంకట్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంజాయి బ్యాచ్, దొంగల బెడద నియంత్రణ కోసం మేము సైతం అంటూ....

**ముందుకు వచ్చిన జనసేన నాయకులు,ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా)**



**విజయవాడ పశ్చిమ జూలై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో పోలీసులు అడుగడుగునా సి సీ కెమెరాలు ఏర్పాటు చేస్తుండగా భవానిపురం లో జనసేన నాయకులు, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్( ఐజా) మేముసైతం అంటూ ముందుకు వచ్చి బుధవారం 40 డివిజన్లోని బాల భాస్కర్ నగర్ కరకట్ట ప్రాంతాల్లో ఎక్కువగా గంజాయి బ్యాచ్ దొంగతనాలకి మరియు ఇతర అసభ్యంగా కార్యక్రమాలు అక్కడ నిర్వహిస్తామన్నారని స్థానికుల కోరిక మేరకు జనసేన నాయకులు ఐజా గ్రూప్ చైర్మన్.. షేక్ గయాజుద్దీన్ ఐజా.దగ్గరికి వచ్చి వారి యొక్క సమస్యల్ని తెలియపరిచారు. దానికి వెంటనే స్పందించిన ఐజా 48 గంటల్లో ఆ ప్రాంతంలో వివిధ ఏరియాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు (షేక్ గయాసుద్దీన్ ఐజా) సోదరి షేక్ గౌసియా... ఆవిడ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు.

# బస్తీ దవఖానపై మరో ఫ్లోర్ నిర్మించి, కమ్యూనిటీ హాల్ కేటాయిస్తాం

**-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి జులై 23(వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు అనేక పోరాటాలతో దిల్ ఖుష్ నగర్ లో సాధించుకున్న కమ్యూనిటీ హాల్ ను దిల్ ఖుష్ నగర్ ప్రత్యేకంగా మహిళల కోసం కమ్యూనిటీ హాలు కావాలని అప్పటి మున్సిపల్ కమిషనర్ వందన కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా అప్పటి మున్సిపల్ చైర్మన్ గా ఉన్న మాధవరం కృష్ణారావు, రామచందర్ మాజీ కౌన్సిలర్ శంకర్ రెడ్డి సహకారంతో మహిళలు సాధించుకున్న గొప్ప విజయం అన్నారు. పోరాడి సాధించుకున్న కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్నామని, అప్పుడు రెండు గ్రూపులుగా ఉన్న పొదుపు సంఘాలు ఇప్పుడు 15 గ్రూపుల వరకు గ్రూపులుగా ఏర్పడ్డాయని తెలిపారు. కొంతకాలం అనంతరం తర్వాత కమ్యూనిటీ హాల్ ను ప్రస్తుతం బస్తీ దవాఖానగా మార్చారని, ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్లగా బస్తీ దవాఖానపై మరో ఫ్లోర్ వేసి ఇస్తామని ఎమ్మెల్యే కృష్ణారావు హామీ ఇచ్చారు. అదేవిధంగా నేడు ప్రభుత్వ పాఠశాల ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ పూర్తయిన తర్వాత కమ్యూనిటీ హాలు ప్రారంభానికి వస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు దిల్ ఖుషి నగర్ బస్తీ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా బాలానగర్ మండల కార్యదర్శి ఎం.విజయ, నూర్జహాన్, రాణీ, సువర్ణ, చాంద్ బేగం, షమీమ్, భార్గవి, ఉమారాణి, పర్వీన్, మున్ని, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట కోర్టు వద్ద ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్

**పల్నాడు, జులై 23 (వార్తప్రభ):** నరసరావుపేట కోర్టు వద్ద ఇద్దరు వ్యక్తుల కిడ్నాప్ కలకలం రేపింది. ప్రకాశం జిల్లా సంతమాగులూరు కి చెందిన ప్రశాంత్ రెడ్డి ,వీరాస్వామి రెడ్డి చెక్ బౌన్స్ కేసులో కోర్టుకు వచ్చారు. కోర్టు వద్ద ఉన్న ఓ టిఫిన్ హోటల్ వద్ద ఉన్న ఇద్దరినీ గుర్తు తెలియని వ్యక్తులు వాహనం లొ లాక్కుని వెళ్లారు. తరువాత వారిని అతికిరాతకంగా నరికి సంతమాగులూరు వద్ద బాడీ లను పడేసారు.

# జన సురక్ష పథకాలతో సామాన్య ప్రజలకు భద్రత

**జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక**





**విజయవాడ, జూలై 23: :(వార్తా ప్రభ ప్రతినిధి)**జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతోందని.. ఈ పథకాలపై అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్‌డీఎం) కె.ప్రియాంక అన్నారు.జన సురక్ష పథకాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎనికేపాడులో జిల్లా లీడ్ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) బ్రాంచ్‌లో జన సురక్ష శిబిరాన్ని కె.ప్రియాంక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా అర్హులందరూ నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదు వేల వరకు కనీస పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడు మరణించినప్పుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుందన్నారు. పీఎం సురక్ష బీమా యోజన పథకంలో చేరినట్లయితే మరణం లేదా శాశ్వత వైకల్యం సంభవించిన సందర్భంలో రూ. రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, ఉచిత రూపే డెబిట్ కార్డు ప్రయోజనాలు తదితరాలపైనా అవగాహన కల్పించారు. బ్యాంకు మిత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందే అవకాశం ఉందని ఎల్‌డీఎం కె.ప్రియాంక తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ మేనేజర్ సీహెచ్ నవీన్ కుమార్, ఎనికేపాడు బ్రాంచ్ మేనేజర్ వినోద్ పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే అభివృద్ధిసాధ్యం-చింతల..



**పెనుగంచిప్రోలు, జులై 23( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు చెరువు కట్ట బజారులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను బుధవారం రాత్రి పంచినారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని తెలిపినారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కార మార్గాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, యూనిట్ ఇంచార్జ్ చుంచు రమేష్ బాబు ,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ, కంభం చిరంజీవి, గుగులోతు రమేష్,వరికల గోపాలరావు, బాడిశ శ్రీను,తదితరులు పాల్గొన్నారు,

# కూటమిని నమ్మిన ప్రజలకు మోసమే మిగిలింది.

**.మేనిఫెస్టోని విస్మరించిన కూటమి ప్రభుత్వం...**

**వై సి పి నేత తన్నీరు**



**పెనుగంచిప్రోలు, జులై 23( వార్త ప్రభ )** ఊరురా బాబు షూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమం.పెనుగంచిప్రోలు మున్నేటి ఒడ్డు న వున్న కాకాని హరి గార్డెన్ నందు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ - మోసం గ్యారంటీ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు హాజరై మండల శ్రేణులతో కలిసి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో అని గుర్తుకు తెచ్చేస్తూ క్యూఆర్ కోడ్ స్కానర్లను ఆవిష్కరించి బాబు మోసాలను ప్రజల్లో ఎలా చైతన్యం తీసుకొని రావాలో వివరించారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూచంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం ఉద్యమంలా నిర్వహిస్తుమన్నారు.వైయస్ఆర్ సీపీ నేతలు గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి చంద్రబాబు ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన మోసాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి వివరించాలి అన్నారు. పార్టీ శ్రేణులను దిశానిర్దేశం చేస్తూ ఇంటింటాకూటమిప్రభుత్వమోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఊరూరా కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగడుతున్నారు. సూపర్ సిక్స్, మోసాలను సూపర్ సెవన్ అంటూ చంద్రబాబు మేనిఫెస్టోలో 143 హామీలిచ్చారు. ఎన్నికల ముందు ఇంటింటికీ తిరిగి టీడీపీ హామీలకు గ్యారెంటీ అంటూ బాండ్లు పంచారు. ఏడాది పాలనలో ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. దీంతో వైయస్ఆర్ సీపీ నేతలు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో.. పేరుతో చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు.వైయస్ జగన్ పాలనలో వైయస్ఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు కొనసాగించడంతో పాటు అనేక కొత్త పథకాలను ప్రవేశ పెట్టారన్నారు.మోసం చేసే చంద్రబాబు కన్నా మడమ తిప్పని నేత జగనన్న అంటే ఈప్రాంత ప్రజలకు ఎంతో ఇష్టమన్నారు. జిల్లాలో వైయస్సార్ సిపి కి ఎదురు లేద న్నారు.హామీల బాండ్ పేపర్లను ఇంటింటికి పంచిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ అధికారం చేపట్టిన తరువాత వాటి అమలుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఎన్నికల ముందు ఇంటింటా మేనిఫెస్టో బాండ్లు ఇచ్చి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు కొత్తేమి కాదన్నారు. గతంలో మూడు సార్లు సీఎంగా పనిచేసిన సమయంలో కూడా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగానికి వైయస్ఆర్సీపీ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీని గడగ డలాడించిన ధీరుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.జగనన్నను సీఎం చేసేందుకు ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీ సైనికులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించాల ని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు, రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేక మిర్చి రైతులు నానా ఇబ్బంది పడ్డారు, గత సంవత్సరం వచ్చిన వరదలకు తువ్వకాలు గండ్లు పడ్డాయి అని ఎన్నిసార్లు రైతులు ఆవేదం వ్యక్తం చేసిన ఇంతవరకు పూడ్చని వైన్యం. రైతులపై చిత్త శుద్ధి లేని ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పిపి,మార్క పూడి గాంధీ, జేడ్ పిటిసి, వూట్ల నాగమణి, మండవ శ్రీనివాస్ గౌడ్, బత్తుల రామారావు, శివరాత్రి పృథ్వి, శివరాత్రి పృధ్వి రాజ్, మాతంగి నాగబాబు, కొత్తపల్లి పెంటయ్య, కాకాని స్రవంతి, దేరంగుల శీను, బోశెట్టి బ్రహ్మం, కేసరి లోకేష్, చేని రాంబాబు, సోబాయి గుడెం సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, కిషోర్, గుడిమెట్ల శంకర్, మెండం రామారావు, మల్లెబోయిన సైదులు, తమ్మిశెట్టి సోమయ్య,వై ఎస్ ఆర్ పార్టీ నియోజకవర్గం నాయకుడు వూట్ల నాగేశ్వరరావు,ఎస్ సి సెల్ నాయకుడు కనకపూడి భాస్కరరావు, కాకాని హరి, పిడికిలి కోటేశ్వరరావు, జక్కులూరి దేవదాసు, పసుపులేటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు భట్టి విక్రమార్క ని కలిసిన జనసేన నాయకుడు వినయ్



**పెనుగంచిప్రోలు, జులై 23( వార్త ప్రభ )** తెలంగాణ ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని వారినివాసం లో మర్యాద పూర్వంగా కలిసి శాలువాతో సత్కరించిన పెనుగంచిప్రోలు జనసేన నాయకుడు దుడ్ల వినయ్.

# ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు ఖరారు

**ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ జూలై 23: :(వార్తా ప్రభ ప్రతినిధి)–** దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ / ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్






**మల్కాజిగిరి జూలై 23: :(వార్తా ప్రభ ప్రతినిధి):** మల్కాజిగిరి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సందర్శించారు. ఆయనతో పాటు అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త కూడా ఈ సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల పరిస్థితులను అడిగి తెలుసుకుని, విద్యార్థుల అవసరాలను సమీక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మౌలిక వసతులైన తరగతి గదులు, శౌచాలయాలు, లాబొరేటరీలు, కంప్యూటర్లు, మంచి నీటి సరఫరా, భవన నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు వంటి అంశాలను వివరంగా విన్నవించారు. కలెక్టర్ స్పందిస్తూ, అవసరమైన అన్ని మౌలిక వసతుల కేటాయింపునకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థుల ఆశయాలు, ఆకాంక్షలను అడిగి తెలుసుకొని, వారి భవిష్యత్తు దృష్ట్యా కెరీర్ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుని కుటుంబానికి రూ. 10 లక్షల సాయం

**రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ**



**శ్రీకాకుళం, జూలై 23: :(వార్తా ప్రభ ప్రతినిధి)** గార మండలం బందరువాని పేటకు చెందిన మత్స్యకారుడు బడి గజేంద్ర మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచి ంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ పరిహారంలో ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, మత్స్య శాఖ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇచ్చిందని, అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సాయం మంజూరు చేయడం వల్ల మృతుడి కుటుంబానికి తక్షణ భరోసా లభించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# స్మరించుకుందాం .......



**గుండె గుండెకు చిచ్చు మన్నించి లేవండి**
**గుడిసె గుడిసెకు కోట నిర్మించి లేవండి" అని**
**పిడతలి ఓ కవి అన్నట్టు**
**విప్లవానికై మలయాళీ ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు**
**యుగధర్మం ,చైతన్యం ,జనహృదయం పోరాటం**
**తిరుగుబాటు బావుట ఎగరేసిన వి.ఎస్.**
**గాండ్రించిన బొబ్బిలి పులి వై ...**
**విడదీసిన పిడికిలి బాకై... జులు విదిలించిన**
**సింహం జూలై ...**
**....రగిలించిన అగ్నిగోళమై ......**
**తన ముద్ర వేసుకున్న 101 సంవత్సరాల**
**కమ్యూనిస్టు యోధుడు (విఎస్) వెళ్లికాథ శంకరన్**
**అచ్యుతానందన్**

కమ్యూనిస్టు యోధుడు కేరళ మాజీ ముఖ్యమంత్రి కేరళ రాష్ట్రాన్ని ఆధునిక రాష్ట్రస్థాయికి అభివృద్ధి పరిచిన అనేక మహత్తరపోరాటాలకు మారుపేరుగా నిలిచిన కామ్రేడ్ వి ఎస్ అచ్యుత నందన్ సోమవారం మృతి చెందడం మలయాళ లకు తీరని లోటు అంతేకాకుండా కమ్యూనిస్టు మార్క్సిస్టులకు తీరని లోటు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు.పోరాటాల వారసత్వానికి అచ్యుతానందన్ ఒక అద్భుతమైన చిహ్నం. వి ఎస్ నేరుగా ప్రజలతో మాట్లాడటం లో దిట్ట నిరాడంబరమైన జీవనశైలికి సామాజిక న్యాయం పట్ల అంచలంచలమైన నిబంధనతో పేరుందన విఎస్ కేరళ రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేశారు. 101 ఏళ్ళు అయినా పొలిట్ బ్యూరో మాజీ సభ్యులు సమర్థవంతమైన నాయకుడిగా పేరుందిన అచ్యుతానంద కేరళలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు కంపెనీలో పని చేస్తున్న సమయంలో కొబ్బరి పీచు కార్మికుల అందరిని సంఘీతతపరిచి నా నేత అచ్చుతానందం 1940 లో 17 ఏళ్ల వయసులో ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేరారు లో భూస్వాముల చేతిలో భయంకరమైన దోపిడీకి గురవుతున్న వ్యవసాయ కార్మికులు మధ్య ఉంటూ వారితో కలిసి పనిచేసే బాధ్యతలను ఆయనకు కృష్ణా పిల్ల అప్పగించారు ట్రావెల్ కోడ్ దివాన్ కు వ్యతిరేకంగా ఉన్న పున్నప్ర బాయిలర్ పోరాట సమయంలో వి ఎస్ అజ్ఞాతంలోకి వెళ్లాల్సి వచ్చింది. అరెస్ట్ అయిన తర్వాత కస్టడీలో ఆయన తీవ్ర వేదంపూర్లోను ఎదుర్కొన్నారు 1956 లో ఐక్య కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీకి విఎస్ ఎన్నికయ్యారు 1958లో జాతీయ కౌన్సిల్కు ఎన్నికయ్యారు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టును ఏర్పాటు చేయడానికి నేషనల్ కౌన్సిల్ విడి బయటకు వచ్చిన 32 మంది సభ్యుల్లో అచ్యుతానందన్ చివరి వారు 1980 నుంచి 91 వరకు సిపిఎం కేరళ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన పనిచేశారు 1964లో పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు 1985లో కొలిట్ బ్యూరో సభ్యులయ్యారు వృద్ధాప్యం కారణంగా 22లో కేంద్ర కమిటీ నుంచి రిలీవ్ అయిన అచ్చుతానందన్ ఆ తర్వాత కేంద్ర కమిటీ ప్రత్యేక అవార్డుతులుగా ఉన్నారు కేరళ అసెంబ్లీకి విఎస్ 7 సార్లు ఎన్నికయ్యారు ప్రతిపక్ష నేతగా రెండుసార్లు పనిచేశారు 2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగా ఉన్నారు ముఖ్యమంత్రిగా ఆయన హయాంలో శ్రమజీవులు సంక్షేమం కోసం అనేక చట్టపరమైన పాలనాపరమైన చర్యలు తీసుకున్నారు పార్టీతో ఆయనకు గల ఎనిమిది అన్నారా దశాబ్దాల సుదీర్ఘ అనుబంధంలో కేరళ కమ్యూనిస్టు ఉద్యమం సుస్థిరంగా వృద్ధి చెందింది వీఎస్ నేరుగా ప్రజలతో మాట్లాడడంలో దిట్ట నిరాడంబరమైన జీవనశైలికి సామాజిక న్యాయం పట్ల అంచలంచమైన నిబద్ధతకు పేరుందన వి ఎస్ కేరళ రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేశారుప్రతిపక్ష పాత్రకు వన్నె తెచ్చిన వి ఎస్ ప్రజా ప్రయోజనాల కోసం పోరు సలిపెందుకు రాళ్లు ముళ్ళతో నిండిన దారిలో నడిచిన నేత మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ ప్రతిఘటన న్యాయం కోసం పోరాటాలకు మారుపేరుగా ఆయన నిల్చారన్నది నిజం ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రిగా అచ్యుతానందం కేరళ ప్రజా జీవితంలో అత్యున్నతమైన స్థానం సంపాదించుకున్నారూ. ప్రజాస్వామ్య లో పార్లమెంటరీ విధానానికి వన్నెతెచ్చిన నాయకుడు ప్రతిపక్ష పాత్రకు కొత్తదైన తిరుగులేని సామాజిక రాజకీయ కోణాన్ని జోడించాలని చెప్పక తప్పదు అచ్యుతానందను గొప్ప పరిపాలన దక్షుకుడు ప్రజా సేవకుడు పార్టీలోకి 17 ఏళ్ల వయసు నుంచే ఉద్యమంలో కిఅచ్యుతానందన్ 17 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరారు కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుడు పి కృష్ణ పిల్లాయిను కలుసుకున్న తర్వాత ఆయన జీవితం పెద్ద మలుపు తిరిగింది విఎస్ లోని సమర్థతను నిర్వాహన నైపుణ్యాలను గమనించిన కృష్ణ పిలై కొట్టునాడు లో భూస్వాములు చేతులో భయంకర దోపిడీకి గురవుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య ఉంటూ వారిని సంహితం చేస్తూ పార్టీని అభివృద్ధి పరిచే బాధ్యతను అప్పగించారు. వి ఎస్ ఆ పనిని సమర్థవంతంగా నిర్వహించారు 1943లో కోజికోడులో జరిగిన కమ్యూనిస్టు పార్టీ మహాసభలో ఆలపుంజ నుంచి ప్రతినిధిగా పాల్గొన్నారు. పున్నప్ర బి వాయులర్ వ్యతిరేకంగా తిరుగుబాటు సమయంలో పార్టీ ఆదేశాల మేరకు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు కొట్టయం లోని పుంజరులు ఉండగా ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు కస్టడీలో చిత్రహింసలకు గురి చేశారు. వి. ఎస్ .చనిపోయాడని అడవిలో పడేసి వారు వెళ్ళిపోయారు. ఆయన కొన ఊపిరితో ఉన్నట్టు సమాచారంతో అది గమనించిన స్థానికులు కొట్టాయంలో ఆసుపత్రిలో చేర్చారు. ఈ ఘటన తర్వాత ఆయన రాజ్యపీడనకు దుర్మార్గులకు వ్యతిరేకంగా మరింత పట్టుదలతో ఉద్యమాలలో పాల్గొన్నారు. సిపిఎం పార్టీకి కేరళ ప్రజలకు తీరని లోటు



**........ టి.వి.ఆర్ ..........**

# సింహాద్రిలో వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణం

**సింహాచలం,జూలై 23: :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.

# నీటి ట్యాంకులను ప్రతి వారం తప్పనిసరిగా శుభ్రం చేయాలి-సీఈఓ కె కన్నమ్మ నాయుడు

### -కోడూరు గ్రామాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈఓ




**జి.కొండూరు,జూలై 23 (వార్తాప్రభ) :** గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి వారం తప్పనిసరిగా శుభ్రం చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ కె.కన్నమ్మ నాయుడు అన్నారు. గ్రామాలలో చెత్త సేకరణకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన ఐవిఆర్ ఎస్ (IVRS) సర్వేలో ఎన్టీఆర్ జిల్లా, జి. కొండూరు మండలం,కోడూరు గ్రామంలో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాల మేరకు తక్కువ పనితీరు నమోదైనందున పనుల పర్యవేక్షణ మరియు సేవల నాణ్యతపై సమీక్షించేందుకు సీఈఓ కె కన్నమ్మ నాయుడు బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో కొన్ని కుటుంబాలను సందర్శించి చెత్త సేకరణ గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కన్నమ్మ నాయుడు అధికారులకు పలు సూచనలు చేశారు. ఓవర్ హెడ్ నీటి ట్యాంకులపై శుభ్రపరిచిన తేదీని స్పష్టంగా రాయాలన్నారు. ఇళ్ల వద్ద తడి మరియు పొడి వ్యర్థాలను వేరుచేయడం లేదని, దీన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. తడి వ్యర్థాలను ఇంటి వద్దే కంపోస్టు రూపంలో తయారుచేసేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుంచి తడి, పొడి వ్యర్థాలను సేకరించాలన్నారు. ఐ వి ఆర్ ఎస్ (IVRS) కాల్స్ ద్వారా ఇచ్చే అభిప్రాయం, ప్రభుత్వ పనితీరు మెరుగుదలకు ఎంతో మేలు చేస్తుందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సీఈఓ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, సేవల నాణ్యతలో మెరుగుదల సాధించాలన్నదే లక్ష్యం కావాలని తెలిపారు. అనంతరం ఐవిఆర్ఎస్ మూల్యాంకనం లో కోడూరు పంచాయతీ మెరుగైన ప్రతిఫలాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రామకృష్ణ నాయక్, డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే



**తిరువూరు,జూలై 23 (వార్తాప్రభ) :** తిరువూరుకు చెందిన ఇద్దరు విద్యార్థులకు IIT సీట్ వచ్చి చదువుకోవడానికి వెళ్ళడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దృష్టికి రావడంతో ఆ ఇద్దరు విద్యార్థులను తన కార్యాలయానికి పిలిచి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రతి సంవత్సరం మీరు చదువుకోవడానికి హెల్ప్ చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొలికపూడి IITసీట్ వచ్చిన ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్నాము అని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు చెప్పాము వెంటనే స్పందించి మాకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

## ఘనంగా ముగిసిన ఆషాడమాసోత్సవాలు..

● శ్రీ శాకంబరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు..



**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** పట్టణంలో విశిష్టతగల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆషాడమాసోత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ శాకంబరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ కన్యకా పరమే శ్వరి అమ్మవారినీ పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ విజయ దుర్గ కోలాట భజన సమాజం ఆధ్వర్యంలో సారే సమర్పించారు. లోక కళ్యాణార్థం దేవస్థానంలో ఆషాడ మాస ఉత్సవాల నిర్వహించినట్లు దేవస్థాన చైర్మన్ జవ్వాజి గంగరాజు పేర్కొన్నారు. అమ్మవారి అలంకరణకు సహకరించిన భక్తులు చలువాది గోపి, ఉత్సవాల విజయవంతానికి సహకరించిన భక్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గంగరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు పోకూరి మోహనరావు, దుడ్డు చిన్న, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, సామాజికవేత్త దండమూడి సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 – 25 విద్యా సంవత్సరంలో కృష్ణా జిల్లా విశ్వబ్రాహ్మణ విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత పొంది 500 పైచిలుకు మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహక నగదు బహుమతులను ఇవ్వనున్నారు. కావున అర్హత కలిగిన విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులందరూ తమ ఆధార్ కార్డు మరియు మార్క్ లిస్ట్ నకళ్ళను సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లేటికుర్తి ఎస్వి శ్రీనుబాబు, గుడివాడ (8247278481) కోశాధికారి చిట్టూరి ప్రవీణ్ కుమార్ (8464824405) మచిలీపట్నం లను సంప్రదించి, ఆగష్టు 5వ తేది లోపు వివరాలను పంపాలని సంఘం అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## యూరియా అమ్మకాలపై ఏ డి ఏ శశికళ ఆదేశాలు



**విస్సన్నపేట,జూలై 23 (వార్తాప్రభ) :** రైతులు తప్పనిసరిగా పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ షాప్ యజమానులకు అందించి ఎరువులు పొందాలని అర్హత ప్రామాణికంగా రైతులకు ఎరువులు దుకాణదారులు అందజేయాలని వ్యవసాయ శాఖ ఏ డి ఏ శశికళ ఆదేశాలు జారీ చేశారు. లైసెన్సు లేని వ్యక్తులు ఎరువులను అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అధిక ధరలకు అమ్మకాలు జరిపిన సహించేది లేదన్నారు. గ్రామాల వారీగా తమ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారన్నారు.

## నడయాడే దేవతలు... అమ్మ -నాన్న !

● మానవతా గుడివాడ వారీ ఆధ్వర్యంలో ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు..



**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** పేరెంట్స్ డే (తల్లిదండ్రుల దినోత్సవం) సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పిన్నమనేని సుభాష్ చంద్రబోస్ వారి సతీమణి రాజేశ్వరి లకు, కుమార్తెలు మనుమళ్ళు మరియు సుభాష్ చంద్రబోస్ తమ్ముడు రామచంద్ర రావు చెల్లెలు విమల కుమార్తె నళిని మనవడు వంశీకృష్ణ కుటుంబ సభ్యులు అనగా హితులు, స్నేహితులు మానవతా కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు సీతారామస్వామి ఆధ్వర్యంలో జిల్లా నియంత్రణ చైర్మన్ వీర శేషగిరిరావు ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ చైర్మన్ దండమూడి జయలక్ష్మి సంస్థ చైర్మన్ వేణుగోపాలరావు కన్వీనర్ మారుతి ప్రసాద్ సెక్రటరీ నందమూరి పద్మజ కోశాధికారి రాధాకృష్ణ వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ ఈసీ మెంబర్లు స్వామి రామ్మోహన్రావు.. బ్రహ్మయ్య తమ్మినేని రామ్మోహన్రావు రామచంద్ర రావు పి సూరిబాబు కేశవరావు రాధ తదితర సభ్యులు ఆ దంపతులకు పిల్లల చేత పూలమాలలు వేయించి శాలువా తోసంస్థ తరపున సత్కరించడం మోమెంటము ఇవ్వడము మునుమళ్ళ చేత పాద పూజ చేయించి పెద్దలను గౌరవించాలని సమాజానికి సందేశాన్ని ఇవ్వడం జరిగినది వక్తలు ప్రసంగించడం జరిగినది. పెద్దల చేత ఆశీర్వచనము అందరము తీసుకోవడం జరిగింది పెద్దలపట్ల గౌరవాన్ని పిల్లలు నేర్చుకోవడానికి సందేశాన్ని ఇవ్వడానికి ఈ కార్యక్రమం సేవా సంస్థ చేత ఘనముగా నిర్వహించడం జరిగింది.

## హరిహర వీరమల్లు విజయాన్ని కాంక్షిస్తూ జనసైనికుల ప్రత్యేక పూజలు..



**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జులై 24 వ తేదీ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ గుడివాడ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో 101 కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాధ్యత గల ఉపముఖ్య మంత్రి పదవిలో ఉన్న పవన్ కళ్యాణ్ మంచి సందేశాత్మక చిత్రంలో నటించడం జరిగిందని, అటువంటి చిత్రంపై కొంతమంది చెడు ప్రచారం చేయడం సరికాదని జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన చిత్రం విజయం విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, కార్యదర్శి సాయిన రాజేష్, చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు నాయకుడు మేక మురళి తదితరులు పాల్గొన్నారు.



బివిపి గుడివాడ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం.. భారత్ వికాస్ పరిషత్ (బివిపి) గుడివాడ శాఖ తరపున బుధవారం బివిపి గుడివాడ సభ్యులు అయిన ఆదిష్ కుమార్ జైన్ మనవడు ఆకాష్ జైన్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం శిరీష డెవలప్మెంట్ స్కూల్ చౌదరి పేట నందు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బివిపి గుడివాడ శాఖ అధ్యక్షురాలు హారిక, రూప్ చంద్ జైన్, పి సురేష్, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :

# సుపరిపాలన కార్యక్రమంలో "గుడివాడ సత్తా" చాటుదాం : ఎమ్మెల్యే రాము

● ఇంటింటి ప్రచారంపై టిడిపి శ్రేణులతో సమావేశమైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. వార్డుల వారీగా క్లస్టర్, యూనిట్, బూత్ సభ్యులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే..



**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహణలో గుడివాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ముందు వరుసలో నిలబెట్టి, టిడిపి సత్తాను చాటి చెబుతామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమ పురోగతిపై బూత్ ఇన్చార్జులు.. క్లస్టర్లు.. యూనిట్ ఇన్చార్జులు.. కే.ఎస్.ఎస్ లతో వార్డుల వారీగా ఎమ్మెల్యే రాము సమీక్షించారు. పార్టీ శ్రేణుల పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తూ, వారిని అభినందించారు. మరింత సమన్వయంతో పని చేస్తూ రాష్ట్రంలోనే గుడివాడ నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలబెట్టేలా పార్టీ శ్రేణులు ఉత్సాహంతో పని చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం, ప్రజల ఫీడ్‌బ్యాక్‌ను 'మై టీడీపీ' యాప్‌లో నమోదు చేసే కార్యక్రమం గుడివాడలో విజయవంతంగా జరుగుతుందన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ వల్లే పార్టీ క్షేత్రస్థాయిలో బలపడిందన్న ఎమ్మెల్యే రాము, కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో ఇప్పటికే జిల్లాలో గుడివాడ ప్రథమ స్థానంలో ఉందని, ఇదే ఉత్సాహంతో పనిచేస్తూ రాష్ట్రంలో ముందు వరుసలో ఉంటామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రోజులో 40 నిమిషాలు కష్టపడితే చాలని అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని ఎమ్మెల్యే రాము పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు, పలు వార్డుల పరిధిలోని నేతలు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్ర ముందస్తు ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ



**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆగస్టు 27వ తేదీ నుండి గణపతి నవరాత్ర మహోత్సవాలు జరుగుతాయని దేవస్థాన ఈవో యార్లగడ్డ వాసు, కమిటీ చైర్మన్ సాయన రాజేష్ లు తెలియజేశారు. గణపతి నవరాత్ర మహోత్సవాలు మరియు పూజ కార్యక్రమాల వివరాలు తెలియజేసే ముందస్తు సమాచార ఆహ్వాన పత్రికను దేవస్థాన ప్రాంగణంలో కమిటీ సభ్యులతో కలిసి ఈవో వాసు, కమిటీ చైర్మన్ రాజేష్ లు బుధవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులను భాగస్వామ్యం చేసేందుకే ముందస్తు ప్రచార ఆహ్వాన పత్రికను ఆవిష్కరించామని తెలిపారు. నవరాత్రుల స్వామివారి అలంకారంలో భాగస్వామ్యంలో అవ్వాలనుకునే భక్తులు రూ.1,116/- లు చెల్లించాలని, సెప్టెంబర్ మూడవ తేదీ ఏకాదశి రోజు నిర్వహించే శ్రీ లక్ష్మీ గణపతి హోమం పూజలో పాల్గొనే భక్తులు రూ. 516/- లు చెల్లించాలన్నారు. రూ. 200/- లు చెల్లిస్తే నవరాత్రుల తొమ్మిది రోజులు గోత్రనామాలతో పూజలు చేస్తామన్నారు. ఉత్సవాలతో పాటు సెప్టెంబర్ 14వ తేదీన నిర్వహించే మహా అన్న సమారాధనలో భక్తులు భాగస్వామ్యులై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దేవస్థాన కార్యాలయంలో నగదు చెల్లించిన భక్తులకు రసీదు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు ఎరికపాటి సుశీల, వికృత పోతురాజు, వీరమాచినేని శైలజ, దేవస్థాన వేద పండితులు కపిలవాయి గోపాల శాస్త్రి, సిబ్బంది మురళి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టలకు సర్వం సిద్ధం

● ఆలయ నిర్మాణ నిర్వాహకులు ● నెక్కలపు శ్రీనివాసరావు సూపర్ బజారు శ్రీను నాగమణి( మాజీ సర్పంచ్) దంపతులు



**విస్సన్నపేట,జూలై 23 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ద్వారకా నగర్ నందు శ్రీశ్రీశ్రీ గణపతి స్వామి, కుమారస్వామి జంట నాగుల నాగేంద్ర స్వామి, అంకమ్మ తల్లి దేవతా శిఖర ప్రతిష్టల ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలు జరగనున్నట్లు నెక్కలపు శ్రీనివాసరావు (సూపర్ బజార్ శ్రీను ) నాగమణి (మాజీ సర్పంచ్) దంపతులు తెలియజేశారు. స్వస్తిశ్రీ శ్రీ విశ్వా వసునామ సంవత్సర శ్రావణ మాస శుద్ధ దశమి అనగా ఆగస్టు నాలుగవ తేదీ సోమవారం ఉదయం 8 గంటల ఏడు నిమిషాలకు అనురాధ నక్షత్ర యుక్త శుభలగ్నం నందు ద్వారకా నగర్ లో ఆలయ -యంత్ర- విగ్రహ- శికర ప్రతిష్ట కార్యక్రమాలు మూడు రోజుల దీక్షతో వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో జరుగును అని చెప్పారు. ఆగస్టు రెండు, మూడు తేదీలలో భక్త దంపతులచే యాగశాల ప్రదక్షణ భూత బలి యాగశాల ప్రవేశం పుణ్యాహవాచనం అఖండ దీపారాధన అంకురారోహణం ధ్వజారోహణం ఆదివారం వాస్తు పూజ వాస్తు హోమము వాస్తు బలి క్షీరాభిషేకం నీరాజనం మంత్ర పుష్ప కార్యక్రమాలు నాలుగవ తేదీ 6 గంటలకు విఘ్నేశ్వర పూజ గర్తన్యాసం రత్నాన్యాసం స్థాపన దైవ నిక్షేపణం ఉదయం ఎనిమిది గంటల ఏడు నిమిషాలకు యంత్ర విగ్రహ ప్రతిష్టలు కళాన్యాసములు దృష్టి గోవు దేవత తొలి దర్శనం శిఖరం నుండి బూరెలు పోయుట మహా పూర్ణాహుతి ఆచార్య పూజ అగ్రి ప్రదక్షిణం యాగబస్మాదారణం దీక్ష విమోక్షము పండిత ఆశీర్వచనం శాంతి పట్టణం తదితర కార్యక్రమాలతో పాటు భక్తులకు కుక్కడపు ప్రసాదరావు ఎక్స్ సర్పంచ్, అలివేలు మంగతాయారు దంపతులు సహాయ సహకారాలతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతోందన్నారు, భక్తులు ఆలయ ప్రతిష్ట కార్యక్రమమునకు విచ్చేసి శక్తి కొలది ధన ధాన్య వస్తురూపములలో విరాళాలు ఇచ్చి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మెగా జాబ్ మేళ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి



**విస్సన్నపేట,జూలై 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ శ్రీ పీజీ కళాశాల, కేశినేని ఫౌండేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని శ్రీశ్రీ విద్యాసంస్థల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంగా 26వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు జాబ్ మేళా కార్యక్రమం జరగనున్నట్లు శ్రీ శ్రీ కళాశాల డైరెక్టర్ సిహెచ్ రాజేంద్ర ప్రసాద్ మీడియా సమావేశంలో తెలియచేశారు. ఈ మెగా జాబ్ మేళాలో 20 కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని సంబంధిత కంపెనీల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, బి.ఫార్మసి, పీజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలను అందించనున్నారని ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు మెగా జాబ్ మేళా కార్యక్రమానికి శనివారం ఉదయం బయోడేటా తో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నెంబర్, పాన్ కార్డ్ కాపీ మరియు సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు . మరిన్ని వివరాలకు 6301534435, 8008742842, 8333908080, 8247766718, 9032633548 నంబర్లను సంప్రదించాలని ఆయన చెప్పారు.

## నీటి కుంటలతో ఉద్యాన రైతులు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించు కోవచ్చు - జిల్లా కలెక్టరు షణ్మోహన్



**శంఖవరం,జూలై 23 (వార్తాప్రభ) :** నీటి కుంటలతో ఉద్యాన రైతులకు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చని జిల్లా కలెక్టరు షణ్మోహన్ పేర్కొన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఉద్యాన రైతు గాబు జనార్ధనరావు పొలంలో నిర్మించిన నీటి కుంటను ఆయన..జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులతో కలిసి పరిశీలించారు. రైతుతో మాట్లాడి సాగు చేస్తున్న ఉద్యాన పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన..అధికారులతో కలిసి కొబ్బరి మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు షణ్మోహన్ మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా పోకుండా భూమిలోకి ఇంకించేందుకు నీటి కుంటలు ఉపయోగ పడతయన్నారు. ప్రధానంగా నీటి కుంటలతో ఉద్యాన రైతులు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చన్నారు. జిల్లాలో 2,500 నీటి కుంటలు లక్ష్యం కాగా,ఇప్పటి వరకు 860 నీటి కుంటలు నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఉద్యాన రైతులకు బహుళ ఆదాయాన్ని అందించే నీటి కుంటలను జిల్లాలో ప్రతి రైతు విధిగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి,ఎంపీడీవో లక్ష్మి రెడ్డి, ఏపీడి పి.జగదాంబ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతీ గడపకూ సంక్షేమ ఫలాలు - బొబ్బా గోవర్ధన్



**కోడూరు,జూలై 23 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బొబ్బా గోవర్ధన్ అన్నారు.. కోడూరు మండల పరిధిలోని సాలెంపాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు నేతృత్వంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది.. ఈ సందర్భంగా బొబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉన్నప్పటికి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తోందని, ఆగష్టు 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించనుందని, ఇప్పటికే తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ సాయం అందించామని తెలిపారు.. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక వైసీపీ ప్రజలలో అలజడి సృష్టిస్తోందని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, పిల్లి మల్లికార్జున రావు, అప్పికట్ల రవీంద్ర బాబు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, కొప్పనాతి సత్య నారాయణ,మేడికొండ విజయ్ ,ఆంద్రాజు శ్రీనివాసరావు, తోట సాంబశివరావు,తోట సూర్యం, బడే పిచియ్య,మోకా యానాది రావు,చిలకలపూడి కిషోర్, కొప్పనాతి ఏడుకొండలు, మోకా నరసింహారావు, చిప్పల వీరనారాయణ,కొక్కిలిగడ్డ వరప్రసాద్, కొప్పనాతి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు

# పురుషుల్లోనూ వంధ్యత్వం పై అవగాహన పెరగాలి

- అందుబాటులోకి ఫెర్టీ 9 ఏ ఐ ఆధారిత పురుష సంతానోత్పత్తి పరీక్ష
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తొలి ఏ ఐ వీర్యఅనలైజర్ ను ప్రవేశపెట్టిన సంస్థగా గుర్తింపు
- వేగవంతమైన, మరింత ఖచ్చితమైన ఫలితాల కోసం కీలక ముందడుగు
- ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి



**హైదరాబాద్,జూలై 23 (వార్తాప్రభ) :** పురుషుల్లోనూ వంధ్యత్వం పై అవగాహన పెరగాలని, ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి అన్నారు. ప్రస్తుత రోజుల్లో పురుష వంధ్యత్వం పెరుగుతున్నప్పటికీ, అది తక్కువగా గుర్తించబడిన సమస్యగానే ఉందన్నారు. ప్రారంభ దశలోనే సరైన రోగ నిర్ధారణ, ప్రతి జంట సంతానోత్పత్తి ప్రయాణాన్ని మారుస్తుందని చెప్పారు. జూలై 25న ప్రపంచ ఐ వీ ఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పురుష సంతానోత్పత్తిపై అవగాహన పెంచే దిశగా ఫెర్టీ 9 సికింద్రాబాద్ లోని కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించిన లోగోలను డాక్టర్ జ్యోతి, ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ సీఈవో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినేష్ గాధియా బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. జంటలు, నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ వేడుక మొదటి అడుగు వేయడంలో ఇంకా వెనుకడుగేస్తున్న పురుషులను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ గ్లోబల్ స్టాండర్డ్ టెక్నాలజీకి అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో ఫెర్టీ ఇప్పుడు ఖచ్చితమైన ఫెర్టిలిటీ కేర్ కొత్త ప్రమాణాలను స్థాపిస్తోందన్నారు. పురుషుల ఫెర్టిలిటీ టెస్టింగ్ ను సాధారణ ఆరోగ్య పరీక్షల మాదిరిగానే వేగవంతంగా, సమర్థవంతంగా, సంకోచం లేనిదిగా మార్చాలనే తమ ప్రయత్నం అన్నారు. ఎందుకంటే సంతానోత్పత్తి బాధ్యత మహిళలది మాత్రమే కాదని, ఇద్దరి భాగస్వామ్య బాధ్యతగా గుర్తించాలని అభిప్రాయపడ్డారు. ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ సీఈవో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినేష్ గాధియా మాట్లాడుతూ ఫెర్టీ 9లో తాము ఐ వీ ఎఫ్ విజయాన్ని మెరుగుపరచడంలో నాణ్యత పట్ల రాజీ పడకూడదని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పిండం అభివృద్ధిలో మగ గామెట్ (వీర్యకణాల) పాత్ర దాదాపు 50 శాతం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయని, అందువల్ల ఖచ్చితమైన స్పెర్మ్ అంచనా ఎంతో కీలకం అన్నారు. సంప్రదాయ వీర్య పరీక్షలకు ఉన్న పరిమితులను దృష్టిలో ఉంచుకుని తాము ఆధునిక ఏ ఐ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ సిస్టమ్ వేగవంతమైన, అధిక ఖచ్చితత గల విశ్లేషణను అందించి, ఉత్తమమైన స్పెర్మ్ ఎంపికను సాధ్యం చేస్తుంది. తద్వారా ఆరోగ్యకరమైన పిండాలు ఏర్పడి, గర్భధారణ విజయాలు మెరుగవుతాయి. దీని ఫలితంగా, జంటలు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో, తల్లిదండ్రులయ్యే ప్రయాణాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చన్నారు. ఈ చొరవ ఫెర్టీ యొక్క రోగి కేంద్రీకృత సంరక్షణ పట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఆధునిక సాంకేతికతను సమగ్ర అవగాహన చర్యలతో అనుసంధానించడం ద్వారా, ఈ కేంద్రం చికిత్సా ఫలితాలను మెరుగుపరచడంతో పాటు మగవారి పునరుత్పత్తి ఆరోగ్యంపై భారతదేశం దృష్టిని సరికొత్త దిశగా మలుపుతిప్పుతోంది. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి తాజా గణాంకాల ప్రకారం, భారతదేశ సగటు సంతానోత్పత్తి రేటు 1.9కి పడిపోవడం భర్తీ స్థాయైన 2.1 కంటే తక్కువగా ఉండటం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ (1.7, తెలంగాణ (1.8)లో ఈ రేట్లు మరింత తక్కువగా ఉండటం, సమకాలీన వంధ్యత్వ జోక్యాల అవసరాన్ని తెలియచేస్తోంది. ఈ నేపథ్యంలో, ఫెర్టీ ఫెర్టిలిటీ సెంటర్ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సీమెన్ ఎనలైజర్ను ప్రవేశపెట్టి, రెండు రాష్ట్రాల్లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చిన మొదటి బ్రాండ్ గా నిలిచింది. పురుష కారకాలు సుమారు 50 శాతం వంధ్యత్వ సమస్యలకు కారణమవుతాయని పరిశోధనలు చెబుతున్నప్పటికీ ఫెర్టీ ఆంతర్య డేటా ప్రకారం 95 శాతం ప్రాథమిక కన్సల్టేషన్లు మహిళల నుంచే వస్తున్నాయి. ఇది పురుషులలో ఇంకా వ్యాప్తి చెందాల్సిన అవగాహన లోపాన్ని తెలియచేస్తోంది. కొత్త ఏఐ విధానం వీర్యం యొక్క పరిమాణం, కదలిక, ఆకృతి మరియు జన్యు సమగ్రతపై అల్గోరిథం ఆధారిత విశ్లేషణలను అందిస్తూ సమస్యలను పరిష్కరిస్తుంది. ఇది ప్రతి నమూనాను విశ్లేషించి సింగిల్ డబుల్-స్ట్రాండ్ జన్యు విచ్ఛిన్నతలను గుర్తిస్తుంది. దీని వల్ల వేగవంతమైన, పకడ్బందీ నిర్ధారణ సాధ్యమవుతుంది. ఈ అధునాతన విశ్లేషణల ద్వారా ఐ.వి.ఎఫ్ చికిత్సలలో ఉత్తమ నాణ్యత గల వీర్యాన్ని ఎంచుకోవడం సులభతరం అవుతుంది. ఫలితంగా, పిండం (ఎంబ్రియో) నాణ్యత మెరుగుపడి గర్భస్రావం జరిగే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. ఈ పరిణామం సంతానలేమితో బాధపడుతున్న దంపతులు చికిత్స వైపు మరింత త్వరగా పూర్తి విశ్వాసంతో అడుగులు వేయడానికి సహాయపడుతుంది.

# ఈ వంతెనపై ప్రయాణం దినదిన గండమే..!

## ప్రమాదామని తెలిసినా...పట్టించుకునేవారేరి..?

## కందులపాడు వద్ద లోలెవల్ వంతెనపై ఉద్రుతంగా ప్రవహిస్తున్న బుడమేరువాగు

## శిథిలావస్థలో ఉన్న పాత వంతెనకు ఇరువైపులా ధ్వంసమైన అప్రోచ్

- ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహనదారులు
- పట్టించుకోని అధికారులు,పాలకులు







**జి.కొండూరు,జూలై 23 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండల పరిధిలోని కందులపాడు అడ్డరోడ్డు సమీపంలో బుడమేరు వంతెనపై ప్రయాణం దినదిన గండంగా మారింది.ఈ వంతెనపై ప్రయాణం ప్రమాదమని తెలిసినా కనీసం పట్టించుకునేవారే లేరా.....అని ప్రయాణికులు, వాహనచోదకులు గగోలు పెడుతున్నారు.పూర్వకాలం నాటి వంతెన గత ప్రభుత్వం హయాంలో బుడమేరు వాగు ఉగ్రరూపానికి ధ్వంసం అయ్యింది.వంతెనకు రెండు వైపులా కొన్ని కానాలు కూలిపోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి.దీంతో వంతెన పక్కనే రూ.55 లక్షల నిధులతో లోలెవల్ చప్ట నిర్మించారు.అది కూడా బుడమేరు వాగు వరద ఉధృతికి దెబ్బతినడంతో మరో రూ.13 లక్షలతో మరమ్మత్తులు చేయించా రు.అయినా ఫలితంలేదు.రెండేళ్ల క్రితం బుడమేరు వరదకు వంతెన, లోలెవల్ చప్ట లకు మరోసారి పెద్ద గండ్లు పడ్డాయి.అప్పట్లో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ప్రమేయంతో గండ్లు పూడ్చి వాహనాల రాకపోకల ను పునరుద్ధించారు.అయితే ఓవర్ లోడుతో భారీ వాహనాలు నిత్యం ప్రయాణించడం కారణంగా లోలెవల్ చప్ట కు రెండువైపులా అప్రోచ్ లు పూర్తిగా దెబ్బతిన్నాయి.ఈ అప్రోచ్ లపై పెద్ద గుంటలు ఏర్పడి బండ రాళ్లు బయట పడ్డాయి. దీంతో ఈ చప్టపై ప్రయాణం వాహనదారులకు నరకప్రాయంగా మారింది.అయినా సంబంధిత శాఖ అధికారులు,పాలకులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

**లోలెవల్ చప్టపై ఉధృతంగా ప్రవహిస్తున్న బుడమేరు వాగు:** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ నుంచి వచ్చే వరద వచ్చి చేరడంతో బుడమేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.లోలెవల్ చప్టపై నుంచి వరద ప్రవహిస్తున్నప్పటికీ భారీ వాహనాలు అధిక లోడుతో చప్టపై ప్రయాణిస్తున్నాయి.బుడమేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో స్థానిక పోలీసులు ప్రమాదాలను నివారించేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. వరద ఉధృతి తగ్గే వరకు వంతెనకు రెండు వైపులా తాడు కట్టి భారీ వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మరోవైపు ప్రభుత్వం స్పందించి కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# చింతలపాడు ఉన్నత పాఠశాలలో పనిచేసిన కాలంలో సంతృప్తినిచ్చింది

- విద్యార్థులు క్రమశిక్షణ కలవారు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘన సత్కారం







**కైకలూరు,జూలై 23 (వార్తాప్రభ) :** చింతపాడు ఉన్నత పాఠశాలలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ పాఠశాల నుంచి వేరే పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు మరియు ఈ పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం జరిగింది.ఈ పాఠశాలలో పనిచేసిన హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు కె ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు, శ్రీనివాస్ రావు, రవికుమార్, సుబ్బారావు, నాగ స్వప్న , శరత్ ఈ పాఠశాలలో పనిచేసిన కాలం చాలా సంతృప్తినిచ్చిందని, విద్యార్థులు చాలా క్రమశిక్షణ కలవారన్నారు. పాఠశాల నుంచి బయటకు వెళ్లడం బాధగానే ఉన్న ఉద్యోగ రీత్యా తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్ళవలసి వచ్చిందని తెలియజేశారు . అలాగే ఈ పాఠశాలకు నూతనంగా వచ్చిన హెడ్మిస్ట్రెస్ భాగ్యలక్ష్మి, పి ఎస్ హెచ్ ఎం విజయనిర్మల, శేషగిరి రావు, పార్థు నాగేశ్వరావు , ప్రసన్న లక్ష్మీలు ఈ పాఠశాల కు వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ పాఠశాలలో పిల్లల అభివృద్ధికి కృషి చేస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ పాఠశాలలో ఇదివరకటనుంచి ఉన్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరితో కలసి ఈ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం తీసుకుని పిల్లలను చక్కగా మంచి పౌరులుగా తీర్చిదిద్దే దట్టుగా పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పి ఈ పాఠశాలలను అభివృద్ధి చేయవలసి ఉందని వారు ఈ సందర్భంగా చెప్పారు.



ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండల పరిధిలోని మొరుసుమల్లి గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులు రూ.35.50 లక్షలతో సుమారు 722 మీటర్ల మేర నాలుగు చోట్ల నిర్మించిన సీసీ రహదారులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు.

–మైలవరం,జూలై 23 (వార్తాప్రభ) :

# బి బి ఏ ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఉచిత వైద్య పరీక్షలు..

- వృతి పర ఒత్తిడికి గురి అయ్యే న్యాయవాదులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి.
- బి.బి.ఏ. అధ్యక్షులు ఏకే భాష



**విజయవాడ,జూలై 23 (వార్తాప్రభ) :** కరోనా తర్వాత నుంచి 40 సం వత్సరాలు దాటిన వారిలో హార్ట్ ఎటాక్ లు కారణంగా ఎక్కువ మంది న్యాయవాదులు చనిపోవడం జరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని బుధవారం ది బార్ అసోసియేషన్ లో ప్రెసిడెంట్ ఏకే భాషా ఆధ్వ ర్యంలో ఉదయం 10:30 నుంచి 2:00 వరకు 40 సంవత్సరాలు దాటి న వారికి ఉచిత గుండె పరీక్షలు, కిడ్నీ పరీక్షలు, డాక్టర్ అచ్యుత బాబు కామినేని ఆంధ్ర హాస్పిటల్స్ వారి సహకారంతో ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు మరియు ఈసీజీ, ఆల్ట్రా సౌండ్ స్కాం, కిడ్నీ పరీక్షలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో అనేకమంది న్యాయవాదులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొన్నారు. జనరల్ సెక్రెటరీ కె.వి రంగారావు వైస్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరావు, ట్రెజరర్ ముద్దాడ సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ అచ్యుత బాబు, కామినేని, ఆంధ్ర హాస్పిటల్స్ వారికి అభినందనలు తెలియజేశారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన డి.ఆర్. ఓ. ఎం లక్ష్మీనరసింహం



**విజయవాడ,జూలై 23 (వార్తాప్రభ) :** సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం పరిశీలించారు. గోడౌన్ కు వేసిన సీల్డ్ లను, ఈవీఎంల రక్షణ భద్రత కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో డిఆర్ఓ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివి ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపించవలసి ఉంటుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ ల జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జూలై 23 (వార్తాప్రభ) :** మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలగంగాధర్ తిలక్ మరియు చంద్ర శేఖర్ ఆజాద్ ల జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తిలక్ మరియు ఆజాద్ చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు హెచ్ఎం భాస్కర్ రావు మాట్లాడుతూ జాతీయ నాయకులు చేసిన పోరాటాలు, త్యాగాలను, నేటి తరం అర్థం చేసుకోవాలని మరియు వారి బాటను అనుసరించటం ద్వారా ఉన్నత స్థితికి ఎదగాలని సూచిస్తూ బాలగంగాధర్ తిలక్ భారత స్వతంత్ర ఉద్యమంలో ముఖ్యులైన లాల్, బాల్, పాల్, త్రయంలో ఒక్కరుగా, లోకమాన్యంగా బిరుదును పొంది స్వరాజ్యం నా జన్మ హక్కు అని నినదించి దాన్ని నేను సాధిస్తానని తెలిపారు. మరొక దేశభక్తుడు చంద్రశేఖర్ ఆజాద్, భారతీయ స్వాతంత్ర ఉద్యమకారుడుగా బ్రిటిష్ వారిని గడగడలాడించిన వీరుడుగా చరిత్రలో నిలిచి ఉండిపోతారని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పాగోలు నాగేంద్ర రావు, జే పద్మ, బి జాన్సన్, టి టి భాస్కర్, యు శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర తిలక్ జయంతి వేడుకలు



**మైలవరం,జూలై 23 (వార్తాప్రభ) :** స్థానిక లకి రెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం చంద్రశేఖర్ ఆజాద్ మరియు బాలగంగాధర తిలక్ జయంతి వేడుకలను కాలేజీ యన్.యస్.యస్. యూనిట్, ఎన్.సి.సి ఆధ్వర్యం లో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర తిలక్ పోరాట ప్రతిభ ప్రతి ఒక్కరికి ఆదర్శం అని కొనియాడారు. వీరు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, బ్రిటీష్ వారి నుంచి ఇండియా కి విముక్తి కలగాలంటే శాంతి, అహింస మార్గాలే కాదు సాయుధ పోరాటం కూడా చేయాలని అప్పుడే మనకు స్వాతంత్ర్యం వస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి అన్నారు.డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ బాలగంగాధర తిలక్ స్వరాజ్యం నా జన్మహక్కు, దానిని నేను సాధిస్తానని నినదించార ని,ఇది ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించింద ని అన్నారు.ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి.శివహరి ప్రసాద్ , డీన్స్, వివిధ విభాగాధిపతులు, యన్.యస్.యస్. ప్రోగ్రాం అసిస్టెంట్ ఆఫీసర్ ఎస్ .ఉమామహేశ్వర రెడ్డి,ఎన్.సి.సి కో ఆర్డినేటర్ ఆర్.పవిత్ర పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ దేవాలయంలో బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ ప్రత్యేక పూజలు



**విజయవాడ సెంట్రల్, జూలై 23 (వార్తాప్రభ) :** భారత చైతన్య యువజన పార్టీ ఆవిర్భావ దినత్సవ సందర్భంగా విజయవాడ వచ్చిన బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ స్థానిక గులాభి తోటలోని శ్రీ కృష్ణ దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో రామచ ంద్ర యాదవ్ కు ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జోనల్ అద్యక్షులు పట్టేబోయిన మాలకొండయ్య యాదవ్,యాదవ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, యాదవ స్థానిక ప్రముఖులు పట్టేబోయిన హరి ప్రసాద్, బత్తుల రాజయ్య,తిపిరబోయిన రమేష్, నక్క దినేష్, సత్య యాదవ్,డాక్టర్ బంకా మల్లిఖార్జున్ యాదవ్, ఆలా వీరూ యాదవ్, కుట్టుబోయిన మాల్యాద్రి, బత్తుల ఆదెయ్య, సూరేపల్లి సుబ్బు తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా తిలక్ ఆజాద్ జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,జూలై 23 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు బాల గంగాధర తిలక్ చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం వారి చిత్ర పటాలకు ప్రధాన ఉపాధ్యాయుడు టి వి ప్రసాదు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తన స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, స్వరాజ్య కాంక్షను యావత్ భారతావనిలో రగిలించిన గొప్ప నాయకుడని లోకమాన్య తిలక్ గాప్రసిద్ధి చెందారని ,అలాగే తన ఆత్మ బలిదానంతో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన విప్లవ వీరుడు,బ్రిటిషర్లపై ఎగిసిన విప్లవ కెరటం శ్రీ చంద్ర శేఖర ఆజాద్ అని ,అతి చిన్న వయసు లోనే స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొని 1928 లో లాహెూర్ లో బ్రిటిష్ పోలీస్ అధికారి ఎస్పీ సాండర్స్ ను కాల్చి చంపిన గొప్ప యోధుడని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు, మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188